RNI NO .TGTEL/25/A4366

# తెలుగుగళం

సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక :65 సోమవారం 09 ఫిబ్రవరి 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

## భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు

సింగరేణి కార్మికులది ఈ ప్రభుత్వం : సీఎం రేవంత్ రెడ్డి



4 లో

## త్రీ సిస్టర్స్ ఆత్మహత్య కేసు.. తండ్రే చంపేశాడా? విచారణలో సంచలన నిజాలు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ లోని భారత్ సిటీలో ముగ్గురు అక్కా చెల్లెళ్లు భవనం 9వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కొరియన్ లవ్ గేమ్ కు బానిసలై.. అందులో ఇచ్చిన టాస్కుల్లో భాగంగానే వాళ్లు చనిపోయారని పోలీసులు భావించారు. కానీ.. తవ్వుతున్న కొద్దీ.. ఆ ముగ్గురి తండ్రి గురించిన నిజాలు బయటికొస్తున్నాయి. త్రీ సిస్టర్స్ సూసైడ్ కేసు దర్యాప్తులో భాగంగా.. వారి తండ్రి చేతన్ కుమార్ గురించి ఆరా తీయగా విస్తుపోయే విషయాలు బయటికొచ్చాయి. 2015లో నమోదైన ఒక సూసైడ్ కేసులో చేతన్ పేరు ఉండటం కొత్త అనుమానాలకు దారితీసింది.

డీసీపీ నిమిష్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం.. బాలికల తండ్రి చేతన్ 2015లో ఒక మహిళతో సహజీవనం చేశాడు. షాహిబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ కాలనీలో ఉండేవాడు. అకస్మాత్తుగా ఆ మహిళ భవనం పై నుంచి కిందపడి మరణించింది. చేతన్ పైనే అనుమానాలు తలెత్తాయి. విచారణలో అతని పాత్ర లేదని పేర్కొంటూ అప్పటి పోలీసులు సూసైడ్ గానే కేసును క్లోజ్ చేశారు. ఇప్పుడు ఆ విషయమే కూతుళ్ల ఆత్మహత్య



2 లో

కేసులో కొత్తకోణం చూసేందుకు దారితీసింది. కానీ ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు. ప్రస్తుతం చేతన్ కు ముగ్గురు భార్యలు. సుజాత, హీనా, టీనా.. వీరు ముగ్గురు బంధువుల అమ్మాయిలే కావడం గమనార్హం. చనిపోయిన ముగ్గురు బాలికల్లో నిషిక సుజాతకు పుట్టగా.. ప్రాచీ, పాఖీ లు హీనాకు పుట్టారు.

### కీలకంగా మారిన సూసైడ్ నోట్

కాగా.. పిల్లల మానసిక స్థితిపై కుటుంబ వాతావరణం, ఇంటి పరిస్థితుల ప్రభావం ఏ మేరకు ఉందనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. తండ్రికే ఆఖరి సందేశం.. తల్లుల ప్రస్తావనే లేదు.

## ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి 7 మెటీరియల్స్ దగ్ధం: శిఖాగోయల




2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్అగ్నిప్రమాదంపై విచారణ జరుగుతోందని ఎఫ్ఎస్ఎల్ డీజీ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తినష్టంపై అధికారులు అంచనాలు రూపొందిస్తున్నారని, నష్టం అంచనాకు వచ్చాక వివరాలు వెల్లడిస్తామన్నారు. ఇవాళ ఫోరెన్సిక్ లాబొరేటరీస్ ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న ఉదయం 10.08 గంటలకు ఎఫ్ఎస్ఎల్లో అగ్నిప్రమాదం జరిగిందని, మంటలను మొదట ఎఫ్ఎస్ఎల్ ఉద్యోగి ఒకరు గుర్తించారని చెప్పారు.



# తెలంగాణ రైతులకు శుభవార్త

## రైతు భరోసాకు లైన్ క్లియర్

- ఆర్బీఐ వద్ద 9,000 కోట్ల ఇండెంట్..
- బహిరంగ మార్కెట్ నుంచి భారీ రుణం
- ఫిబ్రవరి 10న ఈ-వేలం.. ఖజానాకు నిధులు చేరే అవకాశం
- రుణం విడుదలైన వెంటనే రైతుల ఖాతాల్లోకి భరోసా డబ్బులు
- యాసంగి రైతుల జాబితా సిద్ధం.. పంపిణీకి పూర్తి ఏర్పాట్లు
- మున్సిపల్ ఎన్నికల తర్వాతే రైతు భరోసా - సీఎం రేవంత్ క్లారిటీ
- రూ.21 వేల కోట్ల రుణమాఫీ.. సంక్షేమంలో వివక్షలేదన్న సీఎం
- గిట్టుబాటు ధర- సన్న వడ్లకు 500 బోనస్‌తో రైతులకు భరోసా

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్)

తెలంగాణ రైతులకు శుభవార్త. రైతు భరోసా పథకంపై కీలక అప్‌డేట్ వచ్చింది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధుల విడుదలకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందుకోసం బహిరంగ మార్కెట్ నుంచి తెలంగాణ ప్రభుత్వం పెద్ద మొత్తంలో రుణం తీసుకోనున్నట్లు తెలిసింది. బహిరంగ మార్కెట్‌లో రుణం కోసం ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు (ఆర్బీఐ) రూ.9000 కోట్ల రుణం కోసం తెలంగాణ ప్రభుత్వం ఇండెంటు పెట్టింది. 13 ఏళ్ల కాల పరిమితితో రూ.2000 కోట్లు, 16 ఏళ్ల కాల పరిమితితో మరో రెండు వేలకోట్లు, 21 ఏళ్ల కాల పరిమితితో మరో రూ.2,500 కోట్లు, 27 ఏళ్ల కాల పరిమితితో రెండున్నర వేలకోట్ల మేర తెలంగాణ ప్రభుత్వం రుణం తీసుకోనుంది.

## కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకు నోటీసులు.. అరెస్ట్ తప్పదా?



2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): విద్యార్థి సంఘం నాయకుల కిడ్నాప్ కేసులో టాలీవుడ్ నటుడు మంచు విష్ణుకు తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో విచారణకు హాజరవ్వాలని ఆదేశించారు. కాగా మంచు విష్ణు ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్ కారణంగా 15వ తేదీ తరవాత విచారణకు వస్తానని చెప్పారు. ఇప్పటికే పీఆర్వో సతీష్ సమా మరో 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## హిందువుల్లో 4 రకాలు ఉన్నారు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



2 లో

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. 100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ అనేది నామవాచకం కాదని, భారతదేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణం అని వ్యాఖ్యానించారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మందు పంపిణీ చేయలేదని.. చేయి కోసుకున్న యువకుడు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల హడావిడి నెలకొంది. పురపోరులో సత్తాచాటేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటుగా, విపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడా ప్రచారం మొదలెట్టేశారు. ప్రచార పర్వం కూడా జోరుగా సాగుతోంది. మరోవైపు పోలింగ్ తేదీ అయిన ఫిబ్రవరి 11 సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ఆకర్షించేందుకు పార్టీలు ఆఖరి అస్త్రాలను బయటకు తీస్తున్నాయి. ఎన్నికల ప్రచారం మరికొన్ని గంటల్లో ముగియనున్న నేపథ్యంలో మద్యం, మాంసం, నగదుతో ఓటర్లను ఎరవేసేందుకు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే తమ ఊరిలో మద్యం పంచడం లేదంటూ ఓ యువకుడు చేయి కోసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

సంగారెడ్డి జిల్లా జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఓ వార్డుకు చెందిన జాకీర్ అనే యువకుడు..



2 లో

తమ వార్డులో మందు పంచడం లేదని చేయి కోసుకున్నాడు. పక్క వార్డులో మద్యం పంచుతున్నారు.. మీరు కనీసం క్వార్టర్ కూడా ఇవ్వడం లేదంటూ సెల్ఫీ వీడియో తీసుకుని మరీ ఈ పని చేయడం విస్తుపోయేలా చేస్తోంది. తనకు డబ్బులే ముఖ్యమంటూ జాకీర్ మాట్లాడటంపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. ఎంత మద్యానికి అలవాటు పడితే మాత్రం.. ఎన్నికల్లో మందు పంచలేదని ప్రాణాలు తీసుకుంటారా అని కొంతమంది నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు

## ఏపీలో పీక్స్‌కు కుల రాజకీయాలు.. నాగబాబు సెన్సేషనల్ కామెంట్స్

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ప్రతి మనిషి ఏదో ఒక కులంలో పుడతారు. పెరిగి పెద్దవుతాడు. ఇంటి పేరుతో సహా గోత్రం వంటి సంప్రదాయ పద్ధతులు సైతం కులం నుంచే వస్తాయి. అయితే పౌరుషం కూడా కులం నుంచే పుడుతుంది. కాకపోతే మేమే గొప్ప అన్న విధానం కొందరిలో మాత్రమే ఉంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కులం అనేది వెర్రితలలు వేస్తోంది. తమకు మించిన వాళ్లు లేరు అనేలా కొన్ని కులాల ఆధిపత్యం కొనసాగుతోంది. సినిమా, రాజకీయం పేరుతోనూ కులాల మధ్య కుంపట్లు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో తాజాగా జరిగిన ఓ ఘటన మరోసారి సంచలనంగా మారింది.



2 లో

### కోర్టుకు సిట్ నివేదిక

తిరుమల లడ్డూ వ్యవహారంలో ఇటీవల కోర్టుకు సిట్ నివేదిక అందజేసింది. అయితే ఈ నివేదికలో లడ్డూ తయారీలో నెయ్యి కల్తీ జరిగిందని, కానీ జంతువుల కొవ్వు కలవలేదని పేర్కొంది. ఇప్పుడు ఈ రెండు అంశాలే ఏపీలో కులాల మధ్య రాజకీయ రగడకు దారి తీశాయి.

### కొవ్వు కలవకపోయినా

తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలవకపోయినా సీఎం చంద్రబాబు దుష్ప్రచారం చేశారని వైసీపీ నేతలు తీవ్ర విమర్శలు చేశారు.

## పాఠశాలలో షాకింగ్ ఘటన.. ఫేర్వెల్ డే ముసుగులో అశ్లీల నృత్యాలు



2 లో

## పవన్ కల్యాణ్ గారు ఒక్క ఛాన్స్ ఇవ్వండి-మరో వీడియో రిలీజ్ చేసిన హర్షవీణ



2 లో

## బైక్ పోయిందని కేసు పెడితే దిక్కులేదు కానీ చలాన్లు వేస్తారా?



2 లో

## సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. భార్య మృతి.. లభించని భర్త ఆచూకి..!



2 లో

## ఆన్ లైన్ గేమింగ్ ముఠా ఆటకట్టించిన జీఎస్టీ అధికారులు



2 లో

## మున్సిపల్ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం.. ఎస్ఈసీ ఉత్తర్వులు



2 లో

## ప్రేమ విషయం ఇంట్లో చెప్పిన ప్రేయసి.. ప్రియుడు షాకింగ్ నిర్ణయం



2 లో

## హిందువుల్లో 4 రకాలు ఉన్నారు: ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భారతదేశంలో నివసించే ప్రతిఒక్కరూ హిందువే అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. 100 సంవత్సరాల సంఘ్ ప్రయాణం అనే కార్యక్రమంలో మోహన్ భగవత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ అనేది నామవాచకం కాదని, భారతదేశ నాగరిక స్వభావాన్ని ప్రతిబింబించే విశేషణం అని వ్యాఖ్యానించారు. భారత్ లోని ముస్లింలు, క్రైస్తవులు ఈ దేశానికి చెందినవాళ్లే అని చెప్పారు. భారతదేశంలో నాలుగు రకాల హిందువులు ఉన్నారని అన్నారు. మొదటిరకంలో మేం హిందువులం అని గర్వంగా చెప్పండని ప్రకటించేవారు, రెండో రకంలో మేం హిందువులం అయితే గర్వపడడానికి ఏం ఉంది అని అడిగేవాళ్లు, మూడోరకంలో మృదువుగా ఉండేవాళ్లు.. వీళ్లు అడిగితేనే హిందువులం అని చెబుతారు.

నాలుగోరకం వాళ్లు హిందువులం అని మర్చిపోయినవాళ్లు లేదా మర్చిపోయేలా చేయబడ్డ వాళ్లు అని అన్నారు. ఇంకా ఎక్కువ మందిని తాము హిందువులం అని మర్చిపోయేలా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. హిందుత్వాన్ని స్వీకరించాలంటే తమ విశ్వాసం, భాష, మతపరమైన ఆచారాలను వదులుకోవాల్సిన అవసరం లేదన్నారు. హిందుత్వం మీ భద్రతకు హామీ ఇస్తుందన్నారు. ఒక వ్యక్తి విశ్వాసం, ఆహారపు అలవాట్లు మరియు భాష బిన్నంగా ఉండొచ్చని కానీ మనమంతా ఒకే సమాజం, ఒకే సంస్కృతి, ఒకే దేశం అని అన్నారు. దీన్నే హిందుత్వం అని పిలుస్తామని, దీన్నే భారతీయత అని పిలవచ్చన్నారు.

## ఏపీలో పీక్స్‌కు కుల రాజకీయాలు.. నాగబాబు సెన్సేషనల్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ మాత్రం సీఎం చంద్రబాబుపై రెచ్చిపోయి ఘాటు విమర్శలు చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ పైనా విమర్శల వర్షం కురిపించారు. దీంతో టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడలు చేశారు. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీ, కాపు కులంపై దాడి చేశారంటూ ప్రచారం చేశారు. కాపు కులానికి చెందిన అంబటి రాంబాబు, బీసీ వర్గానికి చెందిన జోగి రమేశ్ పై దాడికి కులాలపై ఉన్న చిన్నచూపుతోనేనంటూ ఆరోపించారు. పవన్ కల్యాణ్ అండ చూసుకునే టీడీపీ నేతలు అంబటి, జోగి రమేశ్ పై దాడి చేశారని వ్యాఖ్యానించారు.

పవన్ కల్యాణ్‌కు గట్టిగా

ఈ వ్యాఖ్యలు కాపు కులానికి చెందిన పవన్ కల్యాణ్‌కు గట్టిగా తగిలాయి. కానీ ఆయన సైలెంట్‌గానే ఉన్నారు. ఎక్కడా కులాల ప్రస్తావన లేకుండా ప్రసంగం చేశారు. కానీ కాపుకులానికి చెందిన కొంతమందిలో ఆందోళన మొదలైంది.నిజంగా కాపు కులంపై వివక్ష సాగుతుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే కాపు కులంపై వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారంపై పవన్ కల్యాణ్ స్పందించకపోయినా ఆయన తమ్ముడు, జనసేన నేత, ఎమ్మెల్సీ నాగబాబు స్పందించారు.

## పాఠశాలలో షాకింగ్ ఘటన.. ఫేర్వెల్ డే ముసుగులో అశ్లీల నృత్యాలు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): పాఠశాల అంటే దేవాలయంతో సమానం. విద్యార్థులు విద్యాలయంలో చదువుతో పాటు క్రమశిక్షణ, సమాజంలో ఎలా నడుచుకోవాలో అనే విషయాలను నేర్చుకుంటారు. నేటి బాలలే రేపటి పౌరులు.. కాబట్టి వారిని ఉన్నతమైన పౌరుడిగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. కానీ.. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే అసభ్య కార్యక్రమాలు చేపట్టడం పట్ల పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యా వ్యవస్థను అపహాస్యం చేసి పాఠశాలలో అశ్లీల నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళితే.. ఏపీ లోని పార్వతీపురం మన్యం జిల్లాలోని ఓ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో జరిగింది. పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఫేర్వెల్ డే వేడుకల్లో సంబంధిత ఉపాధ్యాయులు హిజ్రాలను ఆహ్వానించారు. అనంతరం రికార్డింగ్ డాన్సులు, అశ్లీల హావభావాలతో కూడిన నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహానికి గురయ్యారు. విద్యాలయంలో విద్యార్థులకు మంచి ఏదో చెడు ఏదో చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం పట్ల గ్రామస్తులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు విద్యార్థులపై చెడు ప్రభావం చూపుతాయని తల్లిదండ్రులు, గ్రామస్తులు, ౹ాఖీ× నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ తరుణంలో పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఘటన పై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమా ల్లో వైరల్ గా మారాయి.

## బైక్ పోయిందని కేసు పెడితే దిక్కుల లేదు కానీ చలాన్లు వేస్తారా? బెజవాడలో వ్యక్తి వింత నిరసన

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): విజయవాడలో ఓ వ్యక్తి వినూత్న నిరసనకు దిగాడు. బైక్ పోయినప్పుడు కేసు పెడితే పట్టుకోలేని పోలీసులు కొత్త బండి కొనుక్కుంటే ఫైన్ వేసే అధికారం ఎక్కడని ప్లకార్డు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైఠాయించాడు. ఆ వ్యక్తి సీపీ ఆఫీస్ ముందే నిరసన తెలపడంతో పోలీసులు అక్కడకు చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ అతడు నిరసన విరమించుకోలేదు. దీంతో పోలీసులు అతడిని బలవంతంగా స్టేషన్ కు తరలించారు. ఇక మూడేళ్ల క్రితం బైక్ పోవడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది.

స్టేషన్ చుట్టూ తిరిగినా మూడేళ్ల నుండి బైక్ దొరక్కపోవడంతో తీవ్ర నిరాశ చెందినట్టు చెబుతున్నాడు. ఇప్పుడు కొత్త బైక్ తీసుకుని రోడ్డు మీదకు వస్తే వచ్చీ రాగానే ఛలాన్ వేయడంతో ఆవేదనతో నిరసనకు దిగినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యక్తి నిరసన తెలిపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్లు సైతం ఆ వ్యక్తికి సపోర్ట్ చేస్తున్నారు. అతడి బైక్ పోయినప్పుడు మూడేళ్లు అయినా తీసుకురాలేనివాళ్లు ఇప్పుడు ఎలా ఫైన్ వేస్తారని ప్రశ్నిస్తున్నారు.

## ఆన్ లైన్ గేమింగ్ ముఠా ఆటకట్టించిన జీఎస్టీ అధికారులు




న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఆన్ లైన్ గేమ్స్ తో సంపాదించిన డబ్బుకు జీఎస్టీ ఎగవేయడంతో.. ఆ ముఠా గుట్టును జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్, ముంబై, ఢిల్లీలలో జీఎస్టీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. దేశవ్యాప్తంగా ఆన్ లైన్ గేమింగ్ నిర్వహిస్తున్న ముఠా.. రూ.5 వేల కోట్ల విలువైన జీఎస్టీలను ఎగ్గొట్టినట్లుగా గుర్తించారు. ఈ ముఠాలో ఇద్దరు నిందితులైన ఏసుప్రభు కుమార్, రాజశేఖర్ రెడ్డిలను జీఎస్టీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ ఈ గేమింగ్ సిండికేట్ కు మాస్టర్ మైండ్లుగా ఉన్నట్లు తేలింది. కొన్నేళ్లుగా దేశమంతటా గేమింగ్ నెట్వర్కును విస్తరించి.. భారీగా పన్ను ఎగవేతకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఇళ్లు, ఆఫీసుల్లో అధికారుల సోదాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## పవన్ కల్యాణ్ గారు ఒక్క ఛాన్స్ ఇవ్వండి మరో వీడియో రిలీజ్ చేసిన హర్షవీణ




న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఎమ్మెల్యే, విప్ పదవి లేకుండా శ్రీధర్ మామూలు వ్యక్తి అయి ఉంటే.. అతను తనకు చేసిన ద్రోహానికి ఈ పాటికి అరెస్టై జైల్లో ఉండేవాడని బాధితురాలు హర్షవీణ వాపోయింది. జనసేన విప్ అరవ శ్రీధర్ విషయంలో ఆమె మరో వీడియో విడుదల చేసింది. పదవిలో ఉన్నాడు కాబట్టే అతను ధైర్యంగా బయట తిరుగుతున్నాడని ఆరోపించింది. దీనిని బట్టి చూస్తే.. అందరూ ఈ విషయంపై పాలిటిక్స్ చేస్తున్నట్లు తెలుస్తోందని పేర్కొంది. అధికారాన్ని ఉపయోగించుకుని జరిగిన విషయంపై రాజకీయం చేస్తున్నది అతనేనని, తాను ఎలాంటి పాలిటిక్స్ చేయట్లేదని తెలిపింది. తనకు జరిగిన అన్యాయాన్ని డిప్యూటీసీఎం పవన్ కల్యాణ్ ను కలిసి వివరించాలని, తనకు ఆయనే న్యాయం చేయాలని వీడియోలో వేడుకుంది. ఆయన్ను కలిసేందుకు అనుమతి ఇవ్వాలని కోరింది. ఇతరుల నుంచి మాటలు పడాల్సిన దౌర్భాగ్యం తనకు పట్టలేదని, ఒక్కసారి కలిసే అవకాశం ఇస్తే.. అసలేం జరిగిందో వివరిస్తానని హర్షవీణ తాజా వీడియోలో తెలిపింది.

ఇటీవలే ఈ కేసులో అరవ శ్రీధర్ జనసేన త్రిసభ్య కమిటీ ఎదుట హాజరయ్యారు. తనవద్ద ఉన్న ఆధారాలను వారికి అందించానని, అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ కు ముడిపెట్టి మాట్లాడవద్దని ఆయన కోరారు.

## మున్సిపల్ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం.. ఎస్ఈసీ ఉత్తర్వులు

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణలో రెండ్రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం క్లస్టర్లవారీగా 9 మంది నోడల్ అధికారులను నియమించింది. ఈ మేరకు TGSEC కార్యదర్శి లింగ్యానాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలపై ఎవరైనా ఫోన్ ద్వారా నోడల్ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ నోడల్ అధికారులు అందుబాటులో ఉంటారని, సోమవారం రాత్రి వరకూ అధికారులకు 9247597066 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. నోడల్ అధికారులు ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే అందిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత నోడల్ అధికారులదేనని స్పష్టం చేశారు.

## ప్రేమ విషయం ఇంట్లో చెప్పిన ప్రేయసి.. ప్రియుడు షాకింగ్ నిర్ణయం

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): రాష్ట్రంలో మరో షాకింగ్ ఘటన వెలుగుచూసింది. ప్రేమ విషయం ఇంట్లో చెప్పిందన్న కోపంతో ఓ యువకుడు కిరాణా దుకాణానికి నిప్పు పెట్టిన ఘటన విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం మండలం తంతడి గ్రామంలో కలకలం రేపింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. తంతడి గ్రామానికి చెందిన శేఖర్ అనే యువకుడు ఓ యువతిని ప్రేమించాడు. సంతోషంగా సాగిపోతున్న ప్రేమ జీవితంలో చిన్న గొడవ పెద్దగా మారింది. లక్ష్మి తన ప్రేమ వ్యవహారాన్ని శేఖర్ కుటుంబానికి చెప్పింది. దీంతో శేఖర్ ఆగ్రహానికి గురయ్యాడు. ఈ తరుణంలో తన ప్రేమ వ్యవహారం బయటపెట్టిన లక్ష్మి పై యువకుడు పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలో పక్కా ప్లానింగ్‌తో అతని స్నేహితుడితో కలిసి ప్రియురాలి దుకాణాన్ని దహనం చేశాడు. ఈ ఘటన పై బాధితురాలి ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు నేరం రుజువు కావడంతో నిందితులు

## మున్సిపల్ ఎన్నికల్లో మందు పంపిణీ చేయలేదని.. చేయి కోసుకున్న యువకుడు

మొదటి పేజీ తరువాయి

ఇలాంటి పిచ్చి పని మరొకటి ఉండదంటూ కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు ఓటర్లను పార్టీలు ఎంతలా దిగజార్చాయో ఇది చూస్తే తెలుస్తుందంటూ మరికొందరు కామెంట్లు పెడుతున్నారు.

మరోవైపు తెలంగాణలోని 32 జిల్లాలలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. 7 కార్పొరేషన్ల పరిధిలోని 414 డివిజన్లకు.. అలాగే 116 మున్సిపాలిటీలలోని 2,582 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో విజయమే లక్ష్యంగా పార్టీలన్నీ పావులు కదుపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. అటు బీఆర్ఎస్, బీజేపీ నుంచి కూడా ముఖ్యనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు.

## తెలంగాణ రైతులకు శుభవార్త.. రైతు భరోసాకు లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి



ఫిబ్రవరి 10వ తేదీన ఆర్బీఐ ఈ- వేలం నిర్వహించనుంది. ఈ వేలం ద్వారా 9 వేలకోట్ల రుణం తెలంగాణ ప్రభుత్వ ఖజానాలో జమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత రైతు భరోసా నిధులు పంపిణీ మొదలుపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆర్బీఐ రుణం విడుదలైన తర్వాత.. ఆ సొమ్మును ప్రభుత్వం రైతుల బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేసే అవకాశముంది. అయితే బహిరంగ మార్కెట్ నుంచి ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రుణాలను సేకరించలేదు. యాసంగి సీజన్‌లో రైతు భరోసా పంపిణీ కోసమే రుణాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు యాసంగి సీజన్ రైతు భరోసా కోసం ఇప్పటికే రైతుల జాబితా సిద్ధమైంది.

రైతు భరోసా అప్పుడేనా..

మరోవైపు యాసంగి సీజన్ రైతు భరోసా నిధులు ఎప్పుడు విడుదల అవుతాయా అని తెలంగాణ రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల రైతు భరోసా నిధుల విడుదలపై క్లారిటీ ఇచ్చారు. మిర్యాలగూడలో జరిగిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపనకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. మున్సిపల్ ఎన్నికలు పూర్తైన వెంటనే రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు.

పార్టీలతో సంబంధం లేకుండా.. ఎలాంటి వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పంటల రుణాల మాఫీ కింద రైతులకు రూ.21 వేలకోట్లు అందించామన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటుగా సన్న వడ్లకు ఐదు వందల రూపాయలు బోనస్ కూడా ఇచ్చామన్నారు.

## త్రీ సిస్టర్స్ ఆత్మహత్య కేసు.. తండ్రే చంపేశాడా? విచారణలో సంచలన నిజాలు

మొదటి పేజీ తరువాయి

ఘటనా స్థలంలో లభించిన సూసైడ్ నోట్ దర్యాప్తులో కీలక మలుపుగా మారింది. ఆ లేఖలో బాలికలు తమ తండ్రిని ఉద్దేశించి మాత్రమే రాశారని, తమ ఇద్దరు తల్లుల (కుమార్ ఇద్దరు భార్యలు) గురించి కనీసం ప్రస్తావించలేదని అధికారులు తెలిపారు. దీన్ని బట్టి వారికి తండ్రిపైనే ఎక్కువ ఎమోషనల్ అటాచ్మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు వారి గది నుంచి 9 పేజీల డైరీని కూడా స్వాధీనం చేసుకున్నారు.

సెల్‌ఫోన్లు లాక్కోవడమే మరణానికి కారణమా?

పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం.. మొబైల్ ఫోన్లు అందుబాటులో లేకపోవడం బాలికలను తీవ్రమైన మానసిక వేదనకు గురిచేసింది. కొరియన్ యాప్స్, ఆన్‌లైన్ గేమింగ్ మరియు విదేశీ స్నేహితులతో అతిగా గడపటాన్ని గమనించిన తండ్రి కుమార్, వారి ఫోన్లను లాక్కొని అమ్మేశారు. ఆత్మహత్య చేసుకున్న రాత్రి వారు తమ తల్లి ఫోన్ తీసుకున్నప్పటికీ, అందులో వారికి ఇష్టమైన కొరియన్ యాప్స్ లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురైనట్లు ఫోరెన్సిక్ విశ్లేషణలో తేలింది.

రంగంలోకి సైబర్, ఫోరెన్సిక్ బృందాలు

బాలికల ఫోన్లలో ఉన్న డేటాను సేకరించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఆ ఫోన్లను కొన్న వ్యక్తులను ఐఎంఈఐ నంబర్ల ద్వారా గుర్తిస్తున్నారు. మరోవైపు చేతిరాత నమూనాలను, వేలిముద్రలను ల్యాబ్‌కు పంపారు.

అతిగా చదువుల ఒత్తిడి.. తల్లిదండ్రుల నిర్లక్ష్యం?

యూపీ రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు డాక్టర్ బబితా సింగ్ బాధితుల కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. "పిల్లలపై విపరీతమైన చదువుల ఒత్తిడి ఉండటం, తల్లిదండ్రుల నిర్లక్ష్యం ప్రాథమికంగా కనిపిస్తున్నాయి. పిల్లల మానసిక స్థితిని సరైన సమయంలో గుర్తించడంలో కుటుంబం విఫలమైంది" అని అభిప్రాయపడ్డారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆమె ఆదేశించారు. ప్రస్తుతానికి పోలీసులు దీన్ని ఆత్మహత్యగానే పరిగణిస్తున్నారు. ఫోరెన్సిక్, సైబర్ రిపోర్టులు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి 7 మెటీరియల్స్ దగ్ధం: శిఖాగోయల్

మొదటి పేజీ తరువాయి

ల్యాబ్, ట్రైనింగ్ హాల్‌కు మంటలు వ్యాపించాయని, మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తే సాధ్యపడలేదన్నారు. మొదట ప్రాపర్టీ రూమ్‌లో పొగ, మంటలు చెలరేగాయని ఆ తర్వాత లైబ్రరీ, హెచ్ఆర్ డీ రూమ్‌కు వ్యాపించాయని వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అగ్నిప్రమాదం సమయంలో ఎవరున్నారనే దానిపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

ఆ కేసుల మెటీరియల్ ఇక్కడ లేదు


అగ్నిప్రమాదం నేపథ్యంలో ఓటుకు నోటు కేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయని జరుగుతున్న ప్రచారంపై క్లారిటీ ఇచ్చారు. 2024 పంజాగుట్ట పీఎస్ లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో 136 మెటీరియల్స్ ఎఫ్ఎస్ఎల్‌కు వచ్చాయని ఇందులో 7 మెటీరియల్స్ తాజా ప్రమాదంలో కాలిపోయాయని చెప్పారు వీటిని రిట్రైవ్ చేస్తున్నామని మిగతావన్నీ సంబంధింత అధికారులకు అప్పగించామన్నారు. ఇక 2015లో ఏసీబీ నమోదు చేసిన ఓటుకు నోటు కేసుకు సంబంధించిన మెటీరియల్ ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌లో లేదన్నారు. ఈ కేసులో 2015లో రెండు విడతల్లో 16 మెటీరియల్ ఆబ్జెక్టులు ఎఫ్ఎస్ఎల్‌కు అందాయని అదే సంవత్సరం వాటి నివేదికలను ఏసీబీ కోర్టుకు సమర్పించినట్టు చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన 16 వస్తువులు ఇప్పటికే కోర్టుకు తిరిగి అప్పగించినట్టు తెలిపారు.

## కిడ్నాప్ కేసులో మంచు విష్ణుకు నోటీసులు.. అరెస్ట్ తప్పదా?

న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): విద్యార్థి సంఘం నాయకుల కిడ్నాప్ కేసులో టాలీవుడ్ నటుడు మంచు విష్ణుకు తిరుచానూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో విచారణకు హాజరవ్వాలని ఆదేశించారు. కాగా మంచు విష్ణు ఇప్పటికే ఫిక్స్ చేసుకున్న షూటింగ్ షెడ్యూల్ కారణంగా 15వ తేదీ తరవాత విచారణకు వస్తానని చెప్పారు. ఇప్పటికే పీఆర్వో సతీష్ సమా మరో 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే మోహన్ బాబుకు ఇంకా నోటీసులు అందలేదని సమాచారం. ఇదిలా ఉంటే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని నిరసన తెలిపేందుకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. కిడ్నాప్ కేసులో ఎఫ్ఐఆర్ పీఆర్వో సతీష్ పేరు ఏ1గా, మంచు విష్ణు పేరు ఏ2గా చేర్చారు. అంతే కాకుండా మోహన్ బాబు పేరును ఏ3గా చేర్చారు. బాధితుల ఫిర్యాదు మేరకు యాజమాన్యం ప్రోద్బలంతోనే కిడ్నాప్ జరిగినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే తనపై నమోదైన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని మోహన్ బాబు ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

## సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన కారు.. భార్య మృతి.. లభించని భర్త ఆచూకి..!



న్యూస్ డెస్క్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): అనుమానాస్పద రీతిలో శనివారం సాయంత్రం సాగర్ కాల్వలోకి దూసుకెళ్లిన కారును రెస్క్యూ టీం పోలీసుల సహాయంతో ఎట్టకేలకు ఆదివారం బయటకు తీశారు. ప్రమాద సమయంలో భార్యభర్త ఉండగా, కారు బయటకు తీశాక భార్య పద్మ మృతదేహం మాత్రమే లభ్యమైంది. దీంతో ఇప్పటికే అనుమానాస్పద ప్రమాదంగా వార్త ప్రచారంలో ఉండగా, కారు బయటకు తీశాక ఈ కేసు పోలీసులకు తలనొప్పిగా మారింది. త్రిపురారం మండలం కంపసాగర్ గ్రామానికి చెందిన తల్లం పుల్లయ్య(63), పద్మ (60), దంపతులు కిరాణా దుకాణం నడిపిస్తూ జీవనం క కొనసాగిస్న?నారు. గత నెలలో వీరు బైక్ వెళుతుండగా, ఓ కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలో హైదరాబాద్ లో చికిత్స పొంది, మిర్యాలగూడలో ఉండే కుమారుడి దగ్గరకు రెండు రోజుల క్రితమే వచ్చారు. శనివారం సాయంత్రం స్వగ్రామానికి బయలు దేరారు. ముకుందాపురం గ్రామానికి రాగానే, అనుమానస్పదరీతిలో సాగర్ ఎడమ కాల్వలోకి దూసుకెళ్లింది. కొన్ని గంటలుగా రెస్క్యూ టీం కష్టపడగా ఎట్టకేలకు క్రెయిన్ సహాయంతో కారును బయటకు తీయగా, అందులో పద్మ మృతదేహం లభించింది. పుల్లయ్య ఆచూకీ లభ్యం కాలేదు. అయితే అతుడు నీటి ఉదృతికి కొట్టుకుపోయాడా.. అసలు కారులో ఉన్నాడా..? లేదంటే కారులో ఏదైనా ఘర్షణ వాతావరణం జరిగిందా అనేది పోలీసుల విచారణలో తేలనుంది.

నిజంగా ప్రమాదమేనా..?

సాగర్ రోడ్డులో ముకుందాపురం గ్రామం నుంచి కంపసాగర్ వెళ్లే దారిలో బ్యాంక్ ఎదుట స్పీడ్ బ్రేకర్లు, మరో 100 మీటర్ల దూరంలో మరో స్పీడ్ బ్రేకర్ ఉంటుంది. అక్కడినుంచి ప్రమాద స్థలి కేవలం 60 మీటర్లు ఉంటుంది. బ్రేకర్లు దాటాక కారు అదుపు తప్పేందుకు అవకాశం ఉండదని, పక్కా ప్రణాలిక ప్రకారమే, డ్రైవర్ కారును కాల్వలో పడేశారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు సంభందించిన ఓ వ్యక్తి ఇన్సూరెన్స్ డబ్బు కోసమే.. కావాలనే ప్రమాదంగా చిత్రీకరిస్తూ హతమార్చారనే మరి కొంతమంది నుంచి సృష్టించిన రూమర్లు చక్కర్లు కొడుతున్నాయి.

# 15వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటా జోరుగా ప్రచారం




తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్ : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొల్లు లక్ష్మి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరజోడు రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి బొల్లు లక్ష్మితో పాటు మాజీ జడ్పీటీసీ, జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీష్ చందర్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్, సునీత, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు కళావతి, రఘునాథపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు ఇబ్రహీం, నరగొని పద్మ, సరిత, వాసు తదితరులు పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. అభ్యర్థి బొల్లు లక్ష్మి మాట్లాడుతూ, వార్డు అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.స్థానికులు కూడా ప్రచారానికి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.

## ఆర్టీసీని ప్రైవేటీకరణ నుంచి పరిరక్షించాలి-సిఐటియు

### ఫిబ్రవరి 12 సమ్మెలో ఆర్టీసీ కార్మికులు పాల్గొనాలని పిలుపు



తెలుగు గళం న్యూస్ జనగాం,ఫిబ్రవరి 8: ఆర్టీసీని ప్రైవేటీకరణ నుంచి కాపాడాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు.జనగాం బస్ డిపో వద్ద నిర్వహించిన ఆర్టీసీ కార్మికుల గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కార్మికులు సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణా వ్యవస్థను నిలబెట్టే ఆర్టీసీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా వేతనాలు, అలవెన్సులు, ఉద్యోగ భద్రత వంటి మౌలిక హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు.జీతాల ఆలస్యం, డీఏ బకాయిలు, పెన్షన్–గ్రాట్యుటీ చెల్లింపుల నిర్లక్ష్యం, పని గంటల పెంపు, కాంట్రాక్ట్ విధానం విస్తరణ వంటి సమస్యలు కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాల్సిన ప్రభుత్వమే నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా సమ్మె హక్కును నీరుగారుస్తూ, పని గంటలు పెంచడం, కార్మిక హక్కులను కాలరాయడం సిగ్గుచేటన్నారు.ఆర్టీసీ ప్రైవేటీకరణ ముప్పు ప్రజా ఆస్తులపై దాడిగా మారిందని, ఇది కేవలం కార్మికుల సమస్య మాత్రమే కాకుండా సామాన్య ప్రజల ప్రయోజనాలకు కూడా నష్టం చేకూర్చే అంశమని తెలిపారు. కార్మికుల హక్కుల రక్షణ, ప్రజా రవాణా భవిష్యత్తు కోసం కార్మిక వర్గమంతా ఐక్యంగా పోరాడాలని, ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ గేట్ మీటింగ్‌లో సిఐటియు యూనియన్ నాయకులు బిక్షపతి, పరిసరాములు, ఎం.రాజు, మహేందర్ రాజు, వెంకటరెడ్డి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్పూర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థుల మద్దతుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ప్రచారం

తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘన్పూర్ ఫిబ్రవరి 08: మున్సిపల్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటీ అమలు చేయలేదని ఆయన ఆరోపించారు.ఉచిత బస్సు ప్రయాణం తప్ప ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ఏవీ చేయలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే స్టేషన్ ఘన్పూర్ పట్టణానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు.ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి గెలిచిన తర్వాత అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించిన పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య గత 15 ఏళ్లలో పట్టణాన్ని అభివృద్ధి చేశారని కొనియాడారు. స్టేషన్ ఘన్పూర్‌లో మురుగు సమస్యపై కడియం వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "మురుగు కంపు కొడుతోందని అంటున్నారు... అయితే ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి ఉన్నాడా, లేక తాడికొండ రాజయ్య ఉన్నాడా?" అంటూ ప్రశ్నించారు.నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ముఖ్యమంత్రి కాళ్ళు మొక్కుతున్నాడా, లేక గాడిద పళ్ళు పికుతున్నాడా అని తీవ్రంగా విమర్శించారు.బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపల్ అభివృద్ధి పనులపై తానే నేరుగా పర్యవేక్షణ చేస్తానని, ఎమ్మెల్యేకు ఉన్న హక్కులే ఎమ్మెల్సీగా తనకూ ఉన్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.అదే విధంగా పోచంపల్లి ఫౌండేషన్ ద్వారా ప్రతి వార్డులో సుమారు 250 మందికి కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, మూడు సంవత్సరాల పాటు మున్సిపల్ ఇంటి పన్ను మరియు ఇతర పన్నులను రద్దు చేసేలా కృషి చేస్తానని తెలిపారు.మున్సిపాలిటీ ఏర్పడ్డ తర్వాత పన్నులు అధికంగా వసూలు చేస్తున్నారని, వ్యాపారస్తుల ఆవేదనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుంచుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య,ప్రముఖ గాయకుడు మిట్టపల్లి సురేందర్ జిల్లా నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నాగార్జునసాగర్ విద్యా పర్యటన

### విద్యార్థుల్లో అనుభవాత్మక అభ్యాసానికి నాంది






తెలుగు గళం న్యూస్ ధర్మసాగర్ ఫిబ్రవరి 08: విద్యను పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా అనుభవాత్మకంగా, సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో ధర్మసాగర్ జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల మరియు ఎంపీపీఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు కలిసి చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యత గల నాగార్జునసాగర్–నాగార్జునకొండలకు విద్యా పర్యటన నిర్వహించారు.ఈ పర్యటన ద్వారా విద్యార్థులు ఈ ప్రాంతాన్ని పాలించిన రాజవంశాల చరిత్రను ప్రత్యక్షంగా తెలుసుకునే అరుదైన అవకాశం పొందారు.నాగార్జునకొండ పురావస్తు సంగ్రహాలయంలోని శాసనాలు, శిల్పాలు, పురాతన వస్తువులను పరిశీలించడం ద్వారా బౌద్ధ యుగం, అప్పటి సామాజిక జీవనం, సాంస్కృతిక వైభవంపై స్పష్టమైన అవగాహన కలిగింది.తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలకు ఇది ప్రత్యక్ష అనుసంధానంగా నిలిచింది.నాగార్జునసాగర్ ఆనకట్ట సందర్శన విద్యార్థులకు జలవనరుల నిర్వహణ, నదీ పరివాహక ప్రాజెక్టుల ప్రాధాన్యత, వ్యవసాయ మరియు ఆర్థికాభివృద్ధిలో వాటి పాత్రపై అవగాహన పెంచింది. లాంచ్ ప్రయాణం ద్వారా కృష్ణా నది పరిసరాల ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ పర్యావరణ సమతుల్యతపై చైతన్యం పొందారు.విద్యతో పాటు సామాజిక అనుబంధం, సాంస్కృతిక వ్యక్తీకరణ ఈ పర్యటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాటలు, నృత్యాల్లో పాల్గొనడం ద్వారా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.బుద్ధవనంలో నిర్వహించిన సంయుక్త భోజనం ఐక్యత, సహకార భావాలను బలోపేతం చేసింది.ఈ విద్యా పర్యటనను ప్రధానోపాధ్యాయులు కే.బి. ధర్మప్రకాశ్ నేతృత్వంలో, సమన్వయకర్త రాజమ్మ సమర్థవంతంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు కవితా దేవి, సురేష్, కిరణ్మయీ, ప్రసన్న, సురేష్ పూర్తి సహకారం అందించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ మమతతో పాటు ఉపసిబ్బంది అజ్మీరి బేగం, పూలమ్మ, శ్యామల, రాధలు కీలక పాత్ర పోషించారు. మొత్తం 52 మంది విద్యార్థులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బి.ఆర్.ఎస్ అభ్యర్థి గుర్రం రమాదేవి




తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనాపూర్, ఫిబ్రవరి 8: స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. 3వ డివిజన్ కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గుర్రం రమాదేవి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆమె విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు.ఈ సందర్భంగా గుర్రం రమాదేవి మాట్లాడుతూ, డివిజన్ సమగ్ర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.అభ్యర్థికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు. నమూనా బ్యాలెట్ పత్రాలను పంచుతూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు.ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారుతోంది.పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది.

## పల్లగుట్టలో ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన జనగామ డీసీపీ



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: స్థానిక ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించేందుకు జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, స్టేషన్ ఘనపూర్ ఏసీపీ బీంశర్మ కలిసి పల్లగుట్టలో ఏర్పాటు చేసిన ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ అమలులో ఉన్న భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు, సిబ్బంది విధులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డీసీపీ సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్పూర్:కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఎం సంపూర్ణ మద్దతు





తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్: స్టేషన్ ఘన్పూర్ డివిజన్ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ కీలక ప్రకటన చేశారు. రాబోయే ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని వెల్లడించారు.నూతనంగా ఏర్పాటైన ఘన్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధి అత్యవసరమని, పట్టణంలో డ్రైనేజీ, రోడ్లు, కార్యాలయ సౌకర్యాలు వంటి పలు సమస్యలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణ యువతకు ఉపాధి కల్పన కోసం పరిశ్రమలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గ అభివృద్ధిపై విజన్‌తో పని చేస్తున్నారని భావించి, పట్టణ అభివృద్ధి దృష్ట్యా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని తెలిపారు.ప్రజలు, పార్టీ శ్రేణులు కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తప్పక అమలు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిని గుర్తించి మద్దతు ప్రకటించడం సానుకూల పరిణామమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం, కాంగ్రెస్ మండల నాయకులు కత్తుల రాజు, చిలుముల్ల భాస్కర్, బేతి జైపాల్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, మంద మహేందర్, సిద్దుల సుదర్శన్, భూశెట్టి రాంబాబు, మునిగే నరసింహులు, లింగనబోయిన రాజు, రాపోలు సాయి చరణ్ రెడ్డి, జిల్లపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా రివర్ క్రాసింగ్ ఈత పోటీలలో ఖమ్మం వాసికి ద్వితీయ బహుమతి





తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం/ ఫిబ్రవరి 08, ఖమ్మం జిల్లా: ఆదివారం విజయవాడలో జరిగిన కృష్ణా రివర్ క్రాసింగ్ 1.5 కిలోమీటర్ల ఈత పోటీల్లో ఖమ్మం నుండి ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ నుండి మొత్తం 22 మంది స్విమ్మర్లు పాల్గొనగా 71 ఏళ్ల పైబడిన వయస్సు కేటగిరీలో ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ స్విమ్మర్ బోడేపూడి నాగేశ్వరరావు ద్వితీయ బహుమతి సాధించినట్లు ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి నేడొక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కోదాటి గిరి మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల నుండి మొత్తం ఆరు వందల యాభై మంది స్విమ్మర్లు వయస్సు ఆధారంగా ఎనిమిది కేటగిరీలో విజయవాడ కు చెందిన ఆక్వా డెవిల్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ వారునిర్వహించిన ఈత పోటీల్లో పాల్గొనడం జరిగింది అని ఖమ్మం నుండి మొత్తం 22 మంది స్విమ్మర్లు తమ అసోసియేషన్ నుండి పాల్గొన్నారు అని పేర్కొన్నారు.పదేళ్ళ చిన్నారుల నుండి డెభై ఐదేళ్ల వయో వృద్ధులు సైతం వయస్సును లెక్క చేయకుండా ఈత పోటీల్లో పాల్గొని అద్భుత ప్రదర్శన చేసారని వారందరికీ తమ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియచేస్తున్నామని అన్నారు.విజయవాడలో నిర్వహించిన ఈత పోటీల్లో తనతో పాటు అసోసియేషన్ కార్యదర్శి మందపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తూము శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాపలమడుగు నర్సింహారావు,ఎక్సిక్యూటివ్ సభ్యులు సుబ్రహ్మణ్యం శర్మ, గోవింద్ దారక్, ప్రవీణ్ కుమార్, తిరుపతయ్య,నల్లు వెంకట్ రెడ్డి, తాళ్లూరి శ్రీనివాసరావు, చిన్నారులు మోక్షజ్ఞ, భగత్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## 03 వార్డులో మాధురి ముందజలోనా? ఉండమ్మా బొట్టు పెడతా"



సత్తుపల్లి,ఆర్ సి, ఫిబ్రవరి08 (తెలుగుగళం)న్యూస్: ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోరులో సత్తుపల్లి పట్టణంలో 03 వార్డులో దూసుకెళ్తున్న కూసంపూడి మాధురి.గతంలో మాధురి భర్త మహేష్ పురపాలక సంఘం చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కు సన్నిహితుడిగా ఉండటం కూడా మాధురి కి కలిసొచ్చింది.అయితే మాధురి గెలుపు దిశగా ప్రయాణంలో ముందంజలో ఉందనిపిస్తోంది.గడప గడపకు వెళ్తూ మహిళా ఓటర్లను ఉండమ్మ బొట్టు పెడతా నన్ను ఆశీర్వదించండి అని ఓటర్లను అభ్యర్థించారు.

# తమ్మడపల్లి (జి)లో అహ్మదీయ ముస్లిం జమాత్ తర్బీయతీ సమావేశం

## -జమాత్ అభివృద్ధిపై విస్తృత చర్చ



తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఫిబ్రవరి 08: జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం తమ్మడపల్లి జి గ్రామంలో అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో తర్బీయతీ సమావేశం ఘనంగా నిర్వహించారు. దావతే ఇలల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి స్థానిక జమాత్ అధ్యక్షుడు ముహమ్మద్ బషీర్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా తాత్కాలిక అధ్యక్షుడు ముహమ్మద్ సలీం, రాష్ట్ర దావతే ఇలల్లా సెక్రటరీ మౌల్వీ ముహమ్మద్ అక్బర్, దావతే ఇలల్లా జిల్లా సెక్రటరీ ముహమ్మద్ ఖాజామియా, వివాహ సంబంధాల సెక్రటరీ మౌల్వీ ముహమ్మద్ మస్తాన్ పాషా హాజరై ప్రసంగించారు.వారు జమాత్ సభ్యులకు ఆధ్యాత్మిక అభివృద్ధి, నైతిక విలువలు, కుటుంబ వ్యవస్థ బలోపేతం, యువతలో క్రమశిక్షణ, విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై విశదీకరించారు.జమాత్ అభివృద్ధి కోసం సభ్యులు ఐక్యంగా పనిచేయాలని, పిల్లల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, యువతను సద్గుణాల దిశగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. సమాజ సేవా కార్యక్రమాలు, మతపరమైన శిక్షణా తరగతులు, సామాజిక సహకార కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరాన్ని నాయకులు గుర్తు చేశారు. ప్రతి కుటుంబం జమాత్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా సంఘ బలాన్ని పెంపొందించవచ్చని తెలిపారు.సమావేశంలో జమాత్ అభివృద్ధికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై చర్చించి, సభ్యుల





సూచనలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జమాత్ ఉపాధ్యక్షుడు ముహమ్మద్ వసీం, స్థానిక నాజిం అన్సారుల్లాహ్ నాసిర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ముహమ్మద్ నజీర్, స్థానిక మౌల్వీ నూరుద్దీన్, భాషా, రసూల్, అంకూశావలి, యాకూబ్ పాషా, రియాజ్, హుస్సేన్, బషీర్ ,తాహిర్, ఫయాజ్, రహీం, అఖిల్, ఫాజిల్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# 5 వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీలో ఉన్న అభ్యర్థి : కోనేటి అనురాధ"



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి08 (తెలుగుగళం)న్యూస్: ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణం హనుమాన్ నగర్ స్థానిక నివాసులు మచ్చ రత్తయ్య కుమార్తె కోనేటి అనురాధ మున్సిపాలిటీ జరగబోయే ఎన్నికలకు 5వ వార్డ్ కౌన్సిలర్ గా బరిలోకి దిగారు. వీరి కుటుంబం గత 20 సంవత్సరాల నుండి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ , ప్రజల శ్రేయస్సు కోరుతూ , ప్రజా సేవ చేస్తున్న కుటుంబం గా గుర్తింపు పొందింది. ప్రజా సమస్య మా సమస్యగా భావించి ఏ సమయంలో అయినా సహాయపడే మంచి గుణగణాల ఉన్న కుటుంబంగా ఉంది . ఎన్నికల సమయాల్లో మాత్రమే కాకుండా, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలిగా ఆమె గుర్తింపు పొందారు. వార్డు లో ప్రతి సమస్య ఆమె దృష్టికి తీసుకురావచ్చు అన్న నమ్మకం ప్రజల్లో ఉంది. రాజకీయ నాయకురాలిగా మాత్రమే కాకుండా, మంచి మనిషిగా గుర్తింపు పొందడం ఆమెకు లభించిన అతిపెద్ద బలం. ఆమె ఉన్న కాలనీలో ఉన్న హనుమాన్ గుడి కి 1 లక్ష రూపాయలు మంచి మనసుతో విరాళంగా ఇచ్చారు , సుమారు 2002 నుండి 2003 మధ్య సంవత్సర కాలంలో సత్తుపల్లి పాత బస్టాండ్ వద్ద ప్రయాణికులకు విశ్రాంతి తీసుకోవడానికి బస్సు షెల్టర్ నిర్మించారు. అంతేకాకుండా 2018 వ సంవత్సరంలో హనుమాన్ గుడికి పెయింటింగ్ కూడా వేయించారు. నిరంతరం పేదవారు హాస్పిటల్లో ఉన్నప్పుడు వారికి సహాయంగా హాస్పిటల్ నిమిత్తం , పెళ్లిళ్లు చేసుకునే వారికి ఆర్థికంగా సహాయం చేసేవారు. ఇలా చెప్పుకుంటే పోతే ఎన్నో ఉన్నాయి.. ఇలాంటి గొప్ప కుటుంబాన్ని మనము ఎన్నుకుంటే ఇంకా ఎన్ని మంచి పనులు చేస్తారో ఆలోచించండి.. కోనేటి అనురాధ గెలిచిన తర్వాత అర్హులైన ప్రతి పేదవానికి ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ లు, డ్రైనేజీలు నిర్మాణం , ఇండ్ల స్థలం లేని వారికి ఇళ్ల స్థలాలు మంజూరు , వృద్ధులకు దివ్యాంగులకు అర్హులైన ప్రతివారికి ఆసరా పింఛనులు , రేషన్ కార్డులు , ఆరోగ్యశ్రీ కార్డులు చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి కి శివారులో ఉన్న వేశ్య కాంతుల చెరువు పూడ్చివేసి , దానిని అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఏర్పాటు చేస్తారని సమాచారం ప్రజలలోకి అందుబాటులో వచ్చింది. వజ్రాయుధలాంటి మీ ఓటు హక్కును వినియోగించుకొని , మీ వార్డు అభివృద్ధి దిశ వైపు తీసుకెళ్తామని , మీకు నిరంతరం అందుబాటులో ఉండే కుటుంబం కోనేటి కుటుంబం.

# భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు సింగరేణి కార్మికులది ఈ ప్రభుత్వం : సీఎం రేవంత్ రెడ్డి

### ప్రజాపాలన - ప్రగతి బాట బహిరంగ సభలో సీఎం సంచలన వ్యాఖ్యలు

**ఇందిరమ్మ ఇళ్లతో పేదల ఆత్మగౌరవం - గోదావరి పరిహార ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం**








తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి గణపురం: గణపురం మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన -- ప్రగతి బాట బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొని విస్తృతంగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా చరిత్ర నుంచి తెలంగాణ ఉద్యమం, సింగరేణి కార్మికుల పోరాటాలు, జిల్లాల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, గత పాలకుల వైఫల్యాలపై సీఎం తీవ్ర స్థాయిలో స్పందించారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప పేరు తీసుకొచ్చిన మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు ఈ ప్రాంతానికి చెందిన బిడ్డ కావడం ప్రతి తెలంగాణవాసికి గర్వకారణమన్నారు.తొలి తెలంగాణ ఉద్యమం నుంచి మలితెలంగాణ ఉద్యమం వరకు కాకతీయ, ఉస్మానియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు ముందుండి పోరాడారని,ప్రత్యేకంగా తెలంగాణ ఉద్యమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు కర్తగా, క్రియగా వ్యవహరించారని సీఎం కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుభాగంలో నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ కూడా ఈ ప్రాంతానికి చెందినవారేనని గుర్తు చేశారు.ఆయన ఆశయాలను నెరవేర్చడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.నల్లబంగారాన్ని వెలికితీస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడుతున్న సింగరేణి కార్మికులు దేశానికే ఆదర్శంగా నిలిచారని, తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది సింగరేణి కార్మికులు పిడికిలి బిగించి ఉద్యమంలో పాల్గొన్నారని సీఎం గుర్తుచేశారు.ఎన్టీఆర్ హయాంలో భూపాలపల్లిని మండల కేంద్రంగా మార్చి బొగ్గు వెలికితీతకు పునాదిరాయి వేసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు.అయితే ప్రస్తుతం భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ కొందరు తప్పుడు,విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్రంలో ఏ జిల్లాను రద్దు చేయడం గానీ, కొత్త జిల్లాను ఏర్పాటు చేయడం గానీ ప్రభుత్వ పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. జిల్లా పునర్విభజనపై అన్ని వర్గాల అభిప్రాయాలు తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత మాత్రమే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కుట్రలు, కుతంత్రాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని అప్రమత్తంగా చూడాలని, భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదని తేల్చిచెప్పారు.సింగరేణి కార్మికుల విషయంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన మెడికల్ అన్‌ఫిట్ బోర్డును రద్దు చేస్తామని ప్రకటించారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపై జరుగుతున్న విష ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. మెడికల్ బోర్డు పేరుతో తప్పుడు ప్రచారం చేస్తున్నవారిని ప్రజలు గమనించాలని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కార్మికులు నిండు మనసుతో పనిచేసినందువల్లే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ ప్రభుత్వం సింగరేణి కార్మికులదేనని, వారికి నష్టం కలిగించే ఏ పని చేయబోమని స్పష్టం చేశారు.217 మంది డిస్మిస్ కార్మికుల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించారని గుర్తు చేస్తూ, గత పాలకులు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని మాయ మాటలు చెప్పారని విమర్శించారు. వెయ్యి ఎకరాల్లో ఎర్రవల్లిలో, వంద ఎకరాల్లో జన్వాడలో ఫామ్ హౌస్‌లు నిర్మించారని, ఒక కుటుంబానికి టీవీలు, పేపర్లు, వేల కోట్ల రూపాయల వ్యాపారాలు వచ్చాయని ఆరోపించారు.అయితే పేదలకు మాత్రం ఇళ్లు రాలేదన్నారు. ఏడాదికి రెండు లక్షల ఇళ్లు కట్టినా పదేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించే అవకాశం ఉన్నా, పేదల ఆత్మగౌరవాన్ని పట్టించుకోలేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.భూపాలపల్లిలో రైతు పోరాట బాట, కార్మికుల పోరాట బాటను తానే గతంలో నిర్వహించానని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, మొత్తం రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతను మంజూరు చేస్తామని ప్రకటించారు. పేదల ఆత్మగౌరవం పెరిగేలా, ఆడబిడ్డలు ఆశీర్వదించేలా ఈ పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు.సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించామని, 1000 ఏళ్లు గుర్తుండేలా మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేశామని, సమ్మక్క--సారలమ్మ జాతరను ప్రపంచస్థాయిలో నిర్వహించామని సీఎం పేర్కొన్నారు. జంపన్న వాగు నుంచి రామప్ప చెరువుకు నీళ్లు అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరిహార ప్రాంతాన్ని రూ.3 నుంచి 4 వేల కోట్లతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.పదేళ్లు సీఎంగా ఉన్న వారు భూపాలపల్లికి బైపాస్ రోడ్డు కూడా తీసుకురాలేదని విమర్శించారు. మాయ మాటలు చెప్పేవారిని నమ్మితే ప్రజలు మోసపోతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు రూ.17,442 కోట్లు మంజూరు చేశామని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీలకు రూ.6,116 కోట్లు ఇచ్చామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి రూ.92 కోట్ల నిధులు మంజూరు చేసినట్టు సీఎం వెల్లడించారు.ఇందిరమ్మ చీరలతో మహిళలు దసరా పండుగ రోజు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ చీరను సారె రూపంలో అందించామని, ప్రతి ఏడాది ఈ పథకాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మహిళా సంఘాలకు రూ.205 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందజేశారు.ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం కొనసాగితేనే సమస్యలన్నింటినీ పరిష్కరించగలమని సీఎం తెలిపారు.ఈ బహిరంగ సభలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పార్లమెంట్ సభ్యులు డా. కడియం కావ్య, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, 20 సూత్రాల అమలు చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సింగరేణి కార్మిక సంఘం చైర్మన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజబాబు, రెహ్మాన్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు భూపాలపల్లి జిల్లాలో పటిష్ట పోలీస్ బందోబస్తు

### ప్రశాంత,నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యం

### - ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించాలి

### జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలిపారు.ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపించడమే జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుంచి ఫలితాలు వెలువడే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టామని ఎస్పీ తెలిపారు. మొత్తం ఎన్నికల నిర్వహణను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌తో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎలక్షన్ సెల్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు. అన్ని పోలింగ్ కేంద్రాలు, కీలక ప్రాంతాలు సీసీ కెమెరాల నిఘాలో ఉంచి, ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తామని పేర్కొన్నారు.ఎన్నికల ప్రచార గడువు రేపు అనగా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఆ తర్వాత ఎవరూ కూడా ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. అభ్యర్థులు లేదా వారి మద్దతుదారులు నిబంధనలు ఉల్లంఘించి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,అవసరమైతే కేసులు నమోదు చేసి అభ్యర్థిత్వం రద్దయ్యే అవకాశం కూడా ఉంటుందని హెచ్చరించారు.సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు సైలెన్స్ డేగా అమలు చేస్తామని తెలిపారు.ఈ సమయంలో స్థానికేతరులు, ఓటర్లు కానివారు కాలనీలు, వార్డుల్లో తిరగరాదని ఆదేశించారు. అలాగే ఓటర్లను డబ్బు, మద్యం లేదా ఇతర బహుమతులతో ప్రలోభాలకు గురిచేస్తే సంబంధితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# 20 వార్డులో దూసుకెళ్తున్న కమాల్ పాషా"

సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి08(తెలుగుగళం)న్యూస్: ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో సత్తుపల్లి పట్టణంలో 20 వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి కమాల్ పాషా దూసుకెళ్తున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తూ ముమ్మర ప్రచారం చేస్తున్నారు.గడప గడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు.



# మార్పు మొదలైంది గెలుపు డిసైడైంది

### అందరి చూపు 1 వార్డు వైపే
### 1వ వార్డులో ప్రజల అవధులు లేని ఆదరణ
### ఆకట్టుకుంటున్న బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో రాజకీయ మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి లునవత్ రవి నాయక్ విస్తృత ప్రచారంతో ముందుకు సాగుతూ ప్రజల ఆదరణ పొందుతున్నారు. డిఎస్ రెడ్యానాయక్ నాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆశీస్సులతో 1వ వార్డులో గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జి గుగులోత్ రాంబాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి రెండున్నర ఏళ్లుగా కాలయాపన తప్ప చేసిందేమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే దోచుకోవడం దాచుకోవడమే తప్పా ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. విద్యావంతులమైన తాము ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్నామని తెలిపారు. వార్డులోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉండి పరిష్కరిస్తామని తెలిపారు. వార్డు కౌన్సిలర్ గా గెలిపించి మున్సిపాలిటీకి పంపాలని కోరారు. 1వ వార్డు ప్రజలు తమని ఆదరించి అత్యధిక మెజారిటీతోని గెలిపించాలని ఈ సందర్భంగా వారు ప్రజలను వేడుకున్నారు. ఈ మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ రాంబాబు నాయక్,లునవత్ వెంకన్న నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధికై పాటుపడుత

### ప్రతి పథకాన్ని ప్రతి ఇంటికి చేరుస్తా
### 12వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతమ్ రెడ్డి
### వార్డు ప్రజలు మమ్ములను ఆదరించి ఆశీర్వదించండి..గెలుపు దశలో ముందంజ



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికలలో 12 వార్డులో బరిలోకి దిగిన గంట్ల గౌతమ్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నను,నన్ను ఆశీర్వదించి మున్సిపాలిటీ కౌన్సిలర్ గా గెలిపించి సేవ చేసే భాగ్యాన్ని కల్పించమని ప్రజలకు ప్రతి ఇంటికి చేరవేసే విధంగా వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు,వార్డ్ ప్రజలు ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపిస్తారని వార్డు ప్రజలకు గెలుపు దశలో ముందంజులో ఉన్నామని వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తమ్మనబోయిన ఉమేష్, వంగవీటి భారత్,వెర్మారెడ్డి ప్రవీణ్ రెడ్డి,గుండగని నరేష్ గౌడ్,కాసారపు రమేష్,గంధసిరి రవి,గంధసిరి లింగమూర్తి,ఉప్పాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్-కాంగ్రెస్‌పై విమర్శలు





తెలుగు గళం న్యూస్, స్టేషన్ ఘనపూర్ ఫిబ్రవరి 08: జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఈ నేపథ్యంలో బీజేపీ బలపరిచిన మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ విస్తృత ప్రచారం నిర్వహించారు. శివునిపల్లి వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.సమావేశానికి స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఉపశమనం కలగలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం తప్ప మరే ప్రధాన హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. కొత్త పెన్షన్ల మంజూరులో ఆలస్యం జరుగుతోందని, ప్రస్తుతం అందుతున్న పెన్షన్లు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారానే అందుతున్నాయని పేర్కొన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, పంపిణీ విషయంలో స్పష్టత లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేసే పార్టీ బీజేపీయేనని, మున్సిపాలిటీలో అభివృద్ధి తీసుకురావాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్యకర్తలు ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొడవటంచలో శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ సమగ్ర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

### రూ.86.30 కోట్లతో ఆలయ పునర్ ప్రతిష్టాపన, అతిథి గృహాలు, అంతర్గత రహదారుల నిర్మాణం-గ్రామీణ ఆర్థికాభివృద్ధి,పర్యాటకానికి ఊతం : ముఖ్యమంత్రి





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపనతో పాటు గ్రామాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చేపట్టనున్న విస్తృత స్థాయి అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఆదివారం ఘనంగా శంకుస్థాపన చేసి ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రావి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రూ. 12.15 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులు, అలాగే రూ. 74.15 కోట్లతో అతిథి గృహాల నిర్మాణం, ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి, అంతర్గత రహదారుల నిర్మాణం, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి అధికారికంగా శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 86.30 కోట్లతో అమలు చేయనున్న ఈ అభివృద్ధి పనులు కొడవటంచ గ్రామ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయనున్నాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ,దేవాలయాల పునరుద్ధరణ అనేది కేవలం ఆధ్యాత్మిక కోణానికే పరిమితం కాదని, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఇది ప్రధాన సాధనమని అన్నారు. ఆలయాల అభివృద్ధితో పాటు మౌలిక వసతులు కల్పిస్తే గ్రామాలకు ఆర్థిక చైతన్యం వస్తుందని, పర్యాటక రంగం విస్తరించి స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.కొడవటంచ గ్రామాన్ని ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఆలయ పునర్ ప్రతిష్టాపన పూర్తయిన అనంతరం భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శన ఏర్పాట్లు అందుబాటులోకి వస్తాయని,అతిథి గృహాల నిర్మాణంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి సమస్యలు తొలగుతాయని చెప్పారు.అలాగే ఆలయానికి అనుసంధానంగా అంతర్గత రహదారుల నిర్మాణం జరగడం వల్ల గ్రామంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని వివరించారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడి, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఆలయ కేంద్రంగా గ్రామ అభివృద్ధి జరిగితే వ్యాపారాలు, సేవా రంగాలు విస్తరించి, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కట్టంగూరు రామ్ నర్సింహారెడ్డి, ఎన్ఎస్ఆర్ సంస్థలు అధినేత నాయిని సంపత్ రావు,దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈఓ మహేష్, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మరిపెడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో గులాబీ జోష్

### వాడవాడల జోరుగా కొనసాగుతున్న బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం







తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో ప్రచారంలో పాల్గొన్న మాజీమంత్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్. మరిపెడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ఏనుగుల రాకేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు కి అడుగడుగునా మంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు, యువత, బీఆర్ఎస్ శ్రేణులు ఈ సందర్భంగా 7 వార్డు లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ శోభారాణి,వార్డు ఇన్చార్జి మాజీ జెడ్పిటిసి గుగులోత్ శారద రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో 8 వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ శిరీష నరేష్, వార్డు ఇంచార్జి కేసముద్రం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాంపెల్లి రవి గౌడ్, అజ్మీరా నారాయణ ఆధ్వర్యంలో చేసిన సమావేశంలో ఇంచార్జి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ..మనం వేసే ఓటు అభివృద్ధిలో మార్పు తేవాలి అన్నారు,కారు గుర్తుకు ఓటేస్తే.. ఎంత అభివృద్ధి జరిగిందో చూసింద్రు,

కాంగ్రెస్ కు ఓటేస్తే ఎంత ఆగమైనమో ఈ రెండేళ్ళలో తెలిసింది,2014 కు ముందున్న రోజులే మళ్లీ వస్తున్నయ్,కెసిఆర్ కు మించి ఏదో ఇస్తామంటే కాంగ్రెస్ ను నమ్మి మోసపోయింద్రు,కెసిఆర్ కు ఓటేస్తే 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుభీమా, తాగు, సాగు నీళ్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ,ఆసరా పెన్షన్లు ఇలా అనేక సంక్షేమ ఫలాలు అందినయ్ అన్నారు,ఇచ్చిన హామీలే కాదు ప్రజలకు అవసరమైనా అనేక పథకాలు పెట్టిన ఘనత కెసిఆర్ ది,కానీ కాంగ్రెస్ కు ఓటేస్తే అరాచకం, నిర్లక్ష్యం, కొట్లాటలు, గొడవలు, కేసులే అన్నారు,

అడ్డగోలుగా ఇచ్చిన హామీలు ఇంకా ఎప్పుడు అమలు చేస్తారో చెప్పరు,కానీ ఎన్నికలొస్తే మాత్రం డైవర్షన్ పాలిటిక్స్ మొదలు పెడతరు.రేవంత్ ఓటమి భయంతోనే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తుండు..అడ్డగోలు మాటలు, బూతు పురాణాలు తప్ప.. ఆయన బాష తీరు మారదు..ప్రశ్నిస్తే అక్రమ కేసులతో ఇబ్బందులు పెట్టి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు..మీలాగా చిల్లర రాజకీయాలు చేయం.. బీఆర్ఎస్ శ్రేణులు సంయమనం పాటిస్తున్నారు అన్నారు,కెసిఆర్ నేర్పింది అభివృద్దే.. అరాచకాలు కాదు..గతంలో కాంగ్రెస్ అరాచక పాలన తెలిసికూడా మరోసారి అవకాశం ఇచ్చింద్రు..రెండేళ్లుగా మళ్లీ వాళ్ల పాత పద్ధతులే.. అరాచక నిర్లక్ష్య పాలనే..అందుకే ఈ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ కి బుద్ధిచెప్పాలి అన్నారు,

అన్ని వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మంచి ఆదరణ లభిస్తుంది..ప్రజలంతా గులాబీ దండుకు బ్రహ్మాండంగా మద్దతు తెలుపుతున్నరు,ఇదే ఉత్సాహంతో అన్ని మున్సిపల్ స్థానాల్లో గులాబీ జెండా ఎగరవేయాలి అని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు రాంపెల్లి అబ్బయ్య గౌడ్,బాలాజీ,జి ఎన్ రెడ్డి, ఊరుకొండ శ్రీనివాస్, పేపర్ శ్రీనివాస్,గోల్కొండ వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## కున్య తండా యూత్ కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

### ఎనిమిదో వార్డు అభ్యర్థి ప్రగతి శ్రీపాల్ రెడ్డికి యువత మద్దతు
### సుమారు 50 మంది టిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిక



తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: కున్య తండా ప్రాంతంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎనిమిదో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చూసి కున్య తండా యూత్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బానోత్ కుమార్, భాను తిరుపతి, భానోత్ విజయ్, బానోతు సూర్య, బానోతు బాలి, భానోత్ నరేష్, శ్రీనివాస్, స్టాలిన్ శ్రీనివాస్, రమేష్, సిద్ధు, ధమ శివ, విరన్న, గుగులోతు మన్సూర్, భానోత్ మల్సూర్, డాక్టర్ వెంకన్న, గణేష్, పాండు, విరేందర్, రాకేష్, లింభ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువత టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల ఉపేందర్, ప్రజాపతి గంధసిరి బిక్షపతి, పొన్నం వినయ్, ముదిరెడ్డి నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని తెలిపారు. యువత కాంగ్రెస్ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువత కూడా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

# 8వ వార్డులో దూసుకు పోతున్న కాంగ్రెస్

**8 వార్డు కాంగ్రెస్ నల్లేరు పై నడకే**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి.**

**వార్డు మార్పుకోసం, అభివృద్ధికోసం వస్తున్న మీ ముందుకు అభివృద్ధే లక్ష్యం**

**వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తూ, ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. ఆదరించండి**

**డోర్నకల్ నియోజకవర్గ ఏమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆశయాలతో మీ విసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**

తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్ జిల్లా: మరిపెడ మున్సిపాలిటీ వరిధిలోని 8 వార్డులో విసరపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలవరిచిన అభ్యర్థి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గం ఏమ్మెల్యే ఆశీస్సులతో ప్రజల మధ్య విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రజా సమస్యలు,8వార్డులో సమస్యలు ఉన్న పరిష్కరిస్తా నని లోతైన అవగాహనతో మీ ముందుకు వస్తున్న ప్రగతి శ్రీపాల్ రెడ్డి ప్రతి ఇంటింటికి చేరువయ్యే విధంగా ఆయన ప్రచారం స్థానికంగా విశేషంగా మారింది. వార్డులో తాగునీటి సమస్యలు, డ్రైనేజీవ్యవస్థలు,వార్డులో రహదారులు, అభివృద్ధి సమస్యలు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూవడమే తన లక్ష్యమని స్పష్టం చేస్తున్నారు. ప్రజల అవసరాలను తెలుసుకుంటూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేసే ప్రజా ప్రతినిధిగా నిలుస్తానని వారు హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా వృద్ధులకు, మహిళలకు, యువతకు, పేద వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని అలాగే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన పథకాలను వార్డు స్థాయిలో అమలు చేయడమే తన లక్ష్యం అని అన్నారు. గతంలో సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనుభవమే తన రాజకీయ ప్రయాణానికి బలమని ఆయన అన్నారు. 8 వార్డును కాంగ్రెస్ విజయం ఎప్పుడో కాయం అయింది అని నాయకులు, ప్రజలు అభిప్రాయ పడుతున్నారు, కాంగ్రెస్ పార్టీ పథకాలు అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడమే నా సంకల్పం, ప్రజల నమ్మకమే నా బలం, ప్రతి కుటుంబానికి అందు బాటులో ఉండే కౌన్సిలర్గా వని వేస్తానని వారు హామీ ఇచ్చారు. మీ అమూల్యమైన ఓటు సీరియల్ నెంబర్ 2 చేతి గుర్తుపై వేసి నన్ను అధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను వేడు కుంటున్నాను. వార్డు భవిష్యత్తును కలిసి నిర్మిద్దాం అని ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి సందర్శనలు, సమావేశాలు, యువతతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమవుతున్న అనూహ్యంగా మంచి ఆదరణ లభిస్తున్నట్లు స్థానికులు తెలియ జేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలమైన కేడర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో ఉన్న





విశ్వాసం అభ్యర్థి వ్యక్తిగత చొరవ కలిగి 8 వార్డులో కాంగ్రెస్ కు విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వర్గాలు చెపుతున్నాయి. అలాగే వార్డు ప్రజల అక్క చెల్లెలకు అన్నదమ్ములకు యువత యువకులకు ఒక్కసారి అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు.

## లవ్ మ్యారేజ్ చేసుకునేవాళ్లకు నా జీవితం గుణపాఠం కావాలి.. అమ్మానాన్న నా చివరిచూపుకు రండి!



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తిరుపతి జిల్లా పుత్తూరు టౌన్ లో వివాహిత తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. కృష్ణానగర్ మూడవ వీధిలో భర్తతో కలిసి నివాసం ఉంటున్న పద్మ తన పిల్లలు తేజ (7), లాస్య(5)తో కలిసి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కాగా ఈ కేసులో పోలీసులకు కీలక ఆధారం లభించింది. ఆత్మహత్య చేసుకునే ముందు పద్మ రాసిన సూసైడ్ నోట్ పోలీసులకు లభించింది. సూసైడ్ నోట్ లో తల్లిదండ్రులను ఎదిరించి పెళ్లి చేసుకున్న ప్రతిఒక్కరికీ తన జీవితం గుణపాఠం కావాలని పద్మ పేర్కొంది.

లవ్ మ్యారేజ్ చేసుకున్న పాపానికి ఎన్ని కష్టాలు పడ్డానో నాకు తెలుసు అంటూ రాసుకొచ్చింది. అంతేకాకుండా ఒక అమ్మాయి ఎలాంటి లక్షణాలు తన భర్తలో ఉండకూడదని కోరుకుంటుందో అలాంటి లక్షణాలు అన్నీ తన భర్తలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసింది. ఆయనను చేసుకున్న పాపానికి ఎంత కష్టపడాలో అంత అనుభవించానని తెలిపింది. ఇప్పుడు తన పిల్లలు కూడా అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.

ఊరంతా అప్పులు చేసి, లోన్లు తీసుకుని నేను తీర్చలేనని అంటే తాను ఏం చేయాలని ప్రశ్నించింది. ఇప్పుడు నువ్వు పనికి వెళ్లకపోయినా, ఎవరితో తిరినా నిన్ను అడిగేవాళ్లు ఉండరు హ్యాపీగా ఉండాలని కోరుకుంది. ఎలాగూ రెండో పెళ్లి చేసుకుంటావని, ఇప్పటికైనా జీవితంలో స్థిరపడిన తరవాతనే పెళ్లి చేసుకో అంటూ పేర్కొంది. అమ్మా నిన్ను ఫేస్ చేసే ధైర్యం నాకు లేదు 8ఏళ్లుగా మిమ్మల్ని చూడలేకపోయాను చివరిసారిగా వచ్చి నన్ను పాప అని పిలవండి, నా పిల్లలను ఒకసారిచూడండి అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.

## రాళ్లతో పగలగొట్టి ఏటీఎం చోరీకి యత్నం... దొంగ అరెస్ట్



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కాకినాడ జిల్లా తుని లో ఎస్బీఐ ఏటీఎం చోరీకి ఓ దుండగుడు యత్నించారు. ఏటీఎం మిషన్‌ను రాళ్లతో పగలగొట్టి నగదు తీసుకెళ్లేందుకు ప్రయత్నంచేశారు. అయితే ఎంత ప్రయత్నం చేసినా డబ్బు బయటకు తీయలేకపోయారు. చేసేదమీ లేక అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే ఈ తంతగం అంతా సీసీ ఫుటేజ్‌లో రికార్డు అయింది.

దీంతో విజయవాడ ఎస్బీఐలోని సెంట్రల్ సర్వేలెన్స్ లో దొంగను గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అయితే తునిలో గాలించిన పోలీసులు వెంటనే దొంగను అరెస్ట్ చేశారు. గతంలో ఎక్కడైనా ఏటీఎంలో చోరీ చేశారా..?, మరేమైనా కేసులు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. అనంతరం కోర్టులో ప్రవేశపెడతామని పోలీసులు తెలిపారు. చోరీలకు పాల్పడటం నేరమని, ఎక్కడైనా ఏటీఎం చోరీలకు పాల్పడుతుంటే స్థానికులు వెంటనే తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# అందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి : నున్నా నాగేశ్వరావు

తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి 08, ఖమ్మం జిల్లా : కమ్యూనిస్టులందరికి ఆదర్శప్రాయుడు మంచికంటి రాంకిషన్రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు కొనియాడారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయం, సుందరయ్య భవన్ నందు ఆదివారం అమరజీవి కామ్రేడ్ మంచికంటి రాంకిషన్రావు 31వ వర్ధంతి సభ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, మంచికంటి రాంకిషన్రావు చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు.

అనంతరం నున్నా మాట్లాడుతూ మంచికంటి నిబద్ధత, ధైర్యం కలిగిన వ్యక్తి అని, ఎన్నో ఆటంకాలు వచ్చినా పార్టీ కోసం తుది వరకు పోరాడిన వ్యక్తి అని, సైద్ధాంతిక నిబద్ధత, మిలిటెన్సీ పోరాట పటిమ కలిగినవాడన్నారు. చీలిక సమయంలోనూ మార్క్సిజం, లెనినిజాన్ని అమలు జరిపిన నిజమైన కమ్యూనిస్టు అన్నారు. నాడు తెలంగాణ సాయుధ పోరాటంలోనూ నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా దళాలు నడిపి పేద ప్రజలను, దొర గడీల నుండి విముక్తి చేసిన గొప్ప పోరాట ధీశాలి అని అన్నారు. నాడు కమ్యూనిస్టు ఉద్యమంపై కాంగ్రెస్ దాడులు జరుగుతున్నా ఎదురొడ్డి ముందు నిల్చి పోరాడిన గొప్ప యోధుడన్నారు. పార్టీ నిర్ణయం చేసిన వెంటనే తనకు ఉన్న 600 ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన ప్రజా నాయకుడని, భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేద ప్రజల పక్షాన చివరి వరకు పోరాడిన వ్యక్తి అన్నారు. శాసన సభ్యునిగా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శానససభలోనూ, ప్రభుత్వంపై పోరాడిన వ్యక్తి




అన్నారు. ఖమ్మం జిల్లా సిపిఐ(యం) ఉద్యమ నిర్మాతలలో ఒకరైన మంచి కంటి జీవితం అందరికీ ఆదర్శప్రాయం

అలాంటి కామ్రేడ్ స్ఫూర్తితో పార్టీపై విశ్వాసాన్ని ఉంచి ప్రజా సమస్యలపై మరింత ఉద్యమించాలన్నారు.

ఈ సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, సీనియర్ నాయకులు యం. సుబ్బారావు, టి.ఎల్. నరసయ్య నాదెండ్ల శ్రీనివాస్, నెల్లూరు వీరబాబు, పగడాల నాగేశ్వరరావు, డాక్టర్ భారవి, బోడపట్ల రవీంద్ర, రఫీ,నాగేశ్వరరావు పుల్లారావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.


## 14 ఏళ్ల కుమార్తె, 19 ఏళ్ల కొడుకు.. ప్రియుడితో కలిసి భర్త ని హతమార్చేందుకు కుట్ర



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం విశ్వనాధపురం గ్రామంలో ఆలస్యంగా ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హతమార్చేందుకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. విశ్వనాధపురం గ్రామానికి చెందిన కిర్ల కుమార్‌పై అతని భార్య ఈశ్వరమ్మ, ఆమె ప్రియుడు సారిక తవుడు, తమ్ముడు ఇష్టం పాపారావుతో కలిసి కొడవలితో పీక కోసేందుకు యత్నించినట్లు బాధితుడు ఆరోపించాడు. తీవ్ర గాయాలపాలైన కుమార్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. మొక్కజొన్న పంటకు మందు కొడదామని చెప్పి భర్తను పొలానికి తీసుకెళ్లిన ఈశ్వరమ్మ, అక్కడే ప్రియుడితో కలిసి హత్య చేయాలని ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది.

అదే సమయంలో అటుగా కొందరు రావడంతో ఈశ్వరమ్మ, ఆమె ప్రియుడు, తమ్ముడు జొన్న పంటలో దాక్కోగా, కుమార్ అక్కడి నుంచి తప్పించుకున్నాడు. గాయాలపాలైన కుమార్ గత రెండు రోజులుగా సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. భార్యాభర్తల మధ్య గతంలో రెండు సార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినట్లు బంధువులు చెబుతున్నారు. అలాగే భర్త అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భార్య ఈశ్వరమ్మ భూమిని తన పేరు మీద రాయించుకుంది. ఈ దంపతులకు 14 ఏళ్ల కుమార్తె, 19 ఏళ్ల కుమారుడు ఉన్నారు. ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## చిత్తూరులో ఏనుగులు, నంద్యాలలో చిరుత.. రాష్ట్రంలో ప్రజలను వణికిస్తోన్న అడవిజంతువులు



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఏపీలో అడవి జంతువులు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. జనావాసాల్లోకి జంతువులు రావడంతో ప్రజలు భయపడిపోతున్నారు. తాజాగా చిత్తూరు జిల్లాలో ఏనుగులు హల్ చల్ చేశాయి. తిమ్మసముద్రం-బుడ్డమాను చెరువు సమీపంలో ఏనుగులు సంచరిస్తూ కనిపించాయి. రెండు ఏనుగులు కనిపించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు నంద్యాల జిల్లాలో చిరుత పులి సంచరిస్తోంది. వెలుగోడు రిజర్వాయర్ పంప్ హౌస్ సమీపంలో నెమలిని వెంటాడుతుండగా స్థానికులు చిరుతను ఫోటో తీశారు. దీంతో మత్స్యకారులు ఆ వైపు వెళ్లాలంటే భయపడిపోతున్నారు.

మొన్న పెద్దపులి

ఇదిలా ఉంటే రెండు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లాలో ఏకంగా పెద్దపులి హల్ చల్ చేసింది. కూర్మాపురం అనే గ్రామంలోకి పులి రాగా ఓ పాడుబడిన ఇంట్లోకి ప్రవేశించింది. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న అటవీశాఖ అధికారులు స్పెషల్ టీమ్స్ సహాయంతో మత్తు ఇంజెక్షన్ ఇచ్చి దానిని పట్టుకున్నారు. అనంతరం దానిని జూ పార్క్ కు తరలించారు. ఇలా అడవి జంతువులు గ్రామాల్లోకి, ఇళ్లకు వద్దకు రావడంతో ప్రజలు భయపడిపోతున్నారు. ఫారెస్ట్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జంతువులను రక్షించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని చెబుతున్నారు.

## తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం.. ఒకరికి తీవ్రగాయాలు



ఏపీ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. నాలుగవ మలుపు వద్ద బుల్లెట్ బైక్ బస్సు కిందకు దూసుకుని వెల్లింది. ఈ ప్రమాదంలో బైక్ నుజ్జు నుజ్జు కాగా వాహనదారుడి కాలికి తీవ్రగాయం తగిలింది. వెంటనే స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం బాధితుడిని రుయా ఆస్పత్రికి తరలించారు. బాధితుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. కొండపై ప్రమాదం జరగటంతో కొంతసేపు వాహనాల రాకపోకలకు ఇబ్బంది నెలకొనగా బైక్, బస్సును పక్కకు తప్పించారు.

# భారత్- పాక్ మ్యాచ్‌పై అనిశ్చితి..

## ఐసీసీకి, పాకిస్తాన్‌కి ఎంత నష్టం జరగనుందంటే..?




స్పోర్ట్స్ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఫిబ్రవరి 15వ తేదీన జరగాల్సిన భారత్- పాకిస్తాన్ టీ20 వరల్డ్‌కప్ 2026 మ్యాచ్ జరుగుతుందా? అన్న ప్రశ్నకు ఇంకా స్పష్టమైన సమాధానం దొరకలేదు. టోర్నమెంట్ ఫిబ్రవరి 7వ తేదీ నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభమైనప్పటికీ, ఈ మ్యాచ్‌కు సంబంధించిన ఆఫ్-ఫీల్డ్ డ్రామా మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. పాక్ ప్రభుత్వం భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించడంతో.. ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) అధికారికంగా ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 15న టీమిండియాతో జరగాల్సిన మ్యాచ్‌ను బహిష్కరిస్తామని స్పష్టం చేస్తూ, 'ఫోర్స్ మేజర్' క్లాజ్‌ను ప్రస్తావించింది. అయితే, మిగతా మ్యాచ్‌ల్లో పాల్గొంటామని పేర్కొనడం గమనార్హం.

పాక్ కి ఐసీసీ కౌంటర్: పీసీబీ నుంచి అధికారిక సమాచారాన్ని అందుకున్న అంతర్జాతీయ క్రికెట్ బోర్డు.. ఈ అంశాన్ని అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తోంది. గతంలో ఇలాంటి సున్నితమైన పరిస్థితులను ఎలా ఎదుర్కొందో అదే విధానాన్ని అనుసరిస్తూ, ఘర్షణకు బదులుగా చర్చల ద్వారా పరిష్కారం వెతుకుతోంది. టోర్నీ గౌరవాన్ని, ఆటగాళ్ల భద్రత, అభిమానుల ఆసక్తి, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతోంది. అయితే, పిసిబి 'ఫోర్స్ మేజర్' క్లాజ్‌ను ఎందుకు కేవలం ఒక్క మ్యాచ్‌కే వర్తింపజేస్తుందో వివరించాలని ఐసీసీ కోరింది. భారత్ మ్యాచ్‌ను మాత్రమే బహిష్కరించి, మిగతా మ్యాచ్‌లు ఆడటానికి కారణాలు ఏమిటి? సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలించారా? ప్రభుత్వంతో మినహాయింపులపై చర్చించారా? లాంటి ప్రశ్నలను ఐసీసీ సంధించింది. ఈ నేపథ్యంలో పిసిబి మళ్లీ ఐసీసీతో చర్చలకు సిద్ధమైంది. ప్రస్తుతం రెండు సంస్థల మధ్య నిర్మాణాత్మకంగా చర్చలు కొనసాగుతున్నాయని ఐసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి.

రాజకీయ కోణం: పాకిస్తాన్ ప్రభుత్వం తొలుత సోషల్ మీడియా ద్వారా బహిష్కరణ ప్రకటన చేయగా, పీసీబీ అధికారికంగా ఐసీసీకి లేఖ రాయడంలో ఆలస్యం చేసింది. ఈలోపు ఊహాగానాలు జోరుగా కొనసాగాయి. గత వారం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా సర్కార్ నిర్ణయాన్ని పునరుద్ఘాటించడంతో ఈ అంశం రాజకీయ రంగు పులుముకుంది.

ఫోర్స్ మేజర్ అంటే ఏమిటి?: ఫోర్స్ మేజర్ అనేది యుద్ధాలు, ప్రకృతి విపత్తులు, సర్కార్ ఆదేశాలు లాంటి అనివార్య పరిస్థితుల కారణంగా ఒప్పంద బాధ్యతలను నిర్వర్తించలేని సందర్భాల్లో ఉపయోగించే నిబంధన.. దీనిని వర్తింపజేయాలంటే, ఆ పరిస్థితి పూర్తిగా పరిస్థితులు గందరగోళంగా ఉన్నప్పుడు, సమస్యలను పరిష్కరించలేనప్పుడు మాత్రమే దీన్ని ఉపయోగిస్తారు. తప్పుగా ఈ క్లాజ్‌ను ఉపయోగిస్తే, భారీ నష్టపరిహారం, శిక్షలు, ఒప్పంద ఉల్లంఘన కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ విషయం గురించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం.

బహిష్కరణతో నష్టం ఎంత?: భారత్- పాకిస్తాన్ వరల్డ్‌కప్ మ్యాచ్ ద్వారా సుమారు రూ. 2,200 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా. ఒకవేళ, పాకిస్తాన్ మ్యాచ్ ఆడకపోతే.. ఐసీసీతో పాటు భారత్ మీడియా హక్కుల సంస్థ జియోస్టార్‌కు భారీ నష్టం వాటిల్లనుంది. ఇప్పటికే ఐసీసీతో 3 బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని పునఃసమీక్షించే ప్రయత్నాల్లో ఉన్న జియోస్టార్‌కు ఇది భారీ షాక్ అని చెప్పాలి. ఈ మ్యాచ్‌లో 10 సెకన్ల ప్రకటనకే రూ. 40 లక్షల వరకు ధర పలుకుతుండగా.. ప్రకటనల ఆదాయంలో రూ. 200- 250 కోట్ల వరకు నష్టం సంభవించే ఛాన్స్ ఉంది. ఇక, పాకిస్థాన్ కి కూడా పెద్ద మొత్తంలో నష్టాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

భారత్ కొలంబోకు వెళ్తుందా?: భారత్ జట్టు షెడ్యూల్ ప్రకారమే శ్రీలంకకు వెళ్తుంది. మ్యాచ్ జరిగే అవకాశాలు మెరుగ్గా ఉండటంతో, ప్రాక్టీస్, మీడియా కార్యక్రమాలన్నీ యథావిధిగా కొనసాగిస్తారు. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియానికి భారత్ జట్టు సమయానికి చేరుకుంటుండగా, ఒకవేళ పాకిస్తాన్ జట్టు హాజరుకాకపోతే మ్యాచ్ రిఫరీ నిర్ణయం కోసం వేచి చూస్తారు. అయితే, ఇండియా- పాక్ మ్యాచ్‌పై ఇంకా స్పష్టత రాకపోయినా, ఐసీసీ-పీసీబీ మధ్య జరుగుతున్న చర్చలు కొంత ఆశను కలిగిస్తున్నాయి. కానీ, రాజకీయ జోక్యం, వాణిజ్య ప్రయోజనాలు, న్యాయపరమైన అంశాలు ఈ వివాదాన్ని మరింత క్లిష్టంగా మారుస్తున్నాయి. ఫిబ్రవరి 15వ తేదీన ఏం జరుగుతుంది అన్నది ప్రపంచ

# బీసీసీఐ నుంచి పిలుపు వస్తే, సూర్య ఫ్రాంక్ చేశాడని అనుకున్నా - సిరాజ్

స్పోర్ట్స్ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో చివరి క్షణంలో స్థానం దక్కించుకున్నాడు హైదరాబాద్ స్టార్ బౌలర్ మహమ్మద్ సిరాజ్. గౌతమ్ గంభీర్ ఏరుకోరి తెచ్చుకున్న హర్షిత్ రాణాకు గాయమైన నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ వరల్డ్ కప్ జట్టులోకి వచ్చాడు. దానికి తగ్గట్టుగానే, శనివారం జరిగిన యూఎస్ఏ మ్యాచ్ లో కూడా అద్భుతంగా రాణించాడు మహమ్మద్ సిరాజ్. సింపుల్ గా చెప్పాలంటే యూఎస్ఏపై టీమిండియా గెలిచిందనడానికి ముఖ్య కారణం మహమ్మద్ సిరాజ్.

చివరి క్షణంలో జట్టులోకి వచ్చి అద్భుతం చేసిన సిరాజ్

టీ20 వరల్డ్ కప్ 2026 లో భాగంగా భారత్, యూఎస్ఏ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అయితే ఇందులో యూఎస్ఏ జట్టు ముందు చిన్న లక్ష్యం ఉంది. ఈ నేపథ్యంలోనే చాలా రోజుల తర్వాత టీ20 జట్టులోకి వచ్చిన మహమ్మద్ సిరాజ్, బీసీసీఐ నమ్మకం పెట్టి అప్పగించిన డ్యూటీని ఫినిష్ చేశాడు. ఈ మ్యాచ్ లో యూఎస్ఏ జట్టుకు సంబంధించిన మూడు కీలక వికెట్లు పడగొట్టాడు మహమ్మద్ సిరాజ్. మొత్తం నాలుగు ఓవర్లు సంధించిన మహమ్మద్ సిరాజ్, కేవలం 29 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. 7.20 ఎకనామితో బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో రియల్ హీరోగా మహమ్మద్ సిరాజ్ నిలిచాడు. బ్యాటింగ్ లో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ భారత జట్టును ఆదుకుంటే, బౌలింగ్ మాత్రం మహమ్మద్ సిరాజ్ తన సత్తా చాటాడు.

వరల్డ్ కప్ లోకి రావడం పై సిరాజ్ కామెంట్

చివరి క్షణంలో టీ20 వరల్డ్ కప్ జట్టులోకి రావడం పై మహమ్మద్ సిరాజ్ తాజాగా స్పందించారు. యూఎస్ఏ పై విజయం సాధించిన తర్వాత మహమ్మద్ సిరాజ్ తన అనుభవాన్ని పంచుకున్నారు. అసలు వరల్డ్ కప్ జట్టులోకి వస్తానని నమ్మకం తనకు లేదని తెలిపారు. జట్టును ప్రకటించిన తర్వాత చివరి క్షణంలో తనకు ఫోన్ కాల్ వచ్చిందని వివరించారు మహమ్మద్ సిరాజ్. లగేజ్ మొత్తం రెడీ చేసుకో, టీ20 ప్రపంచ కప్ ఆడేందుకు వచ్చేసేయ్ అంటూ సూర్య భాయ్ ఫోన్ కాల్ చేసాడట. దీంతో సూర్య కుమార్ యాదవ్ చేసేది అంతా ఫ్రాంక్ అనుకొని లైట్ తీసుకున్నాడట మహమ్మద్ సిరాజ్. కానీ ఆ తర్వాత సూర్య భాయ్ గట్టిగా చెప్పడంతో నమ్మాడట మహమ్మద్ సిరాజ్. ఈ విషయాన్ని యూఎస్ఏ తో మ్యాచ్ ఫినిష్ అయిన తర్వాత పంచుకున్నాడు మహమ్మద్ సిరాజ్. కాగా టీ20 వరల్డ్ కప్ 2026 కోసం హర్షిత్ రాణా సెలెక్ట్ అయి.. ప్రాక్టీస్ చేసే క్రమంలో గాయపడ్డాడు. దీంతో వరల్డ్ కప్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. అటు వాషింగ్టన్ సుందర్ పరిస్థితి కూడా ఇంకా క్లారిటీ లేదు.




# భారత జట్టుకు బిగ్ రిలీఫ్..రెండో టీ20 కోసం ఆ డేంజర్ ప్లేయర్




స్పోర్ట్స్ న్యూస్, 08 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 నేపథ్యంలో భారత జట్టుకు భారీ ఊరట లభించింది. మొదటి టీ20 గెలిచిన భారత జట్టులోకి మరో కొత్త ప్లేయర్ రాబోతున్నాడు. ఈ మధ్య కాలంలో వరుస గాయాలతో భారత జట్టు సతమతమవుతున్న సంగతి తెలిసిందే. చివరి క్షణంలో హర్షిత్ రాణా లాంటి డేంజర్ బౌలర్ భారత జట్టుకు దూరమయ్యారు. దీంతో హుటా హుటిన మహమ్మద్ సిరాజ్ లాంటి బౌలర్ ను దింపాల్సి వచ్చింది. అటు టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్ కంటే ముందే వాషింగ్టన్ సుందర్ గాయపడ్డాడు.

వాషింగ్టన్ సుందర్ వచ్చేస్తున్నాడు..సూర్య ప్రకటన

అయితే అతని హెల్త్ అప్డేట్ తాజాగా సూర్య కుమార్ యాదవ్ ఇచ్చారు. రెండో టీ20 సమయానికి వాషింగ్టన్ సుందర్ భారత జట్టులో చేరతాడని శుభవార్త చెప్పారు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్. ఇందులో ఎలాంటి డౌట్ లేదని క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీ వేదికగా నమీబియా వర్సెస్ భారత జట్టు మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ ఈ నెల 12వ తేదీన జరగనుంది. అంటే మరో నాలుగు రోజుల గ్యాప్ ఉంటుంది. ఈ మ్యాచ్ సందర్భంగా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ జట్టులోకి వస్తాడని తెలిపారు. టీ20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డేలు, టీ20 సిరీస్ జరిగింది. అయితే తొలి వన్డే సందర్భంగా భారత ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ చేతికి గాయమైంది. దీంతో న్యూజిలాండ్ తో జరిగిన వన్డేలు, టీ20లకు దూరమయ్యాడు వాషింగ్టన్ సుందర్.

ఆ సమయంలో వాషింగ్టన్ సుందర స్థానంలో ఆయుష్ బదోనిని స్క్వాడ్ లోకి తీసుకుంది భారత క్రికెట్ నియంత్రణ మండలి. అయితే అతనికి ఆడే అవకాశం పెద్దగా రాకపోయినా.. న్యూజిలాండ్ సిరీస్ కోసం మాత్రం తీసుకున్నారు. అయితే ఇప్పటికే వాషింగ్టన్ సుందర్ కోలుకున్నాడని సూర్య కుమార్ యాదవ్ తాజాగా తెలిపారు. టీ20 వరల్డ్ కప్ లో భాగంగా భారత జట్టు ఆడే రెండో టీ20కి అందుబాటులోకి కూడా రాబోతున్నారట. దీంతో భారత జట్టు శిబిరంలో నూతన ఉత్సాహం నెలకొంది. ఒకవేళ వాషింగ్టన్ సుందర్ రెండవ టీ20లో బరిలోకి దిగితే ఒకరిపై వేటుపడే ప్రమాదం ఉంటుంది. వరుణ్ చక్రవర్తిని పక్కకు పెట్టే ఛాన్సులు కనిపిస్తున్నాయి. అతన్ని ఈ టోర్నమెంట్ నాకౌట్ దశలో వాడుకునేందుకు సూర్య కుమార్ యాదవ్ ప్లాన్ చేస్తున్నారట. గ్రూప్ స్టేజ్ లో వరుణ్ చక్రవర్తిని పక్కకు పెడతారని అంటున్నారు. దీంతో అతని స్థానంలో వాషింగ్టన్ సుందరకు ఛాన్స్ వస్తుంది.

భారత జట్టు షెడ్యూల్

టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ లో భాగంగా ఫిబ్రవరి 7వ తేదీన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో భారత్ మ్యాచ్ ఆడింది. ఇందులో భారత జట్టు 29 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక 12వ తేదీన నమీబియాతో మరో మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్ ఢిల్లీ వేదికగా జరుగుతుంది. ఫిబ్రవరి 15వ తేదీన పాకిస్తాన్, ఫిబ్రవరి 18వ తేదీన నెదర్లాండ్స్ తో భారత మ్యాచ్ లు షెడ్యూల్ అయ్యాయి.

# సినిమా న్యూస్



## 45 ఏళ్ల వయసులో సురేఖా వాణి రెండో పెళ్లి

### సుప్రిత సెన్సేషనల్ కామెంట్స్

టాలీవుడ్‌లో తల్లి, అక్క, వదిన వంటి పాత్రల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి సురేఖావాణి. ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారుతుంది. సినిమాల్లో పద్ధతిగా కనిపించే సురేఖ, వ్యక్తిగత జీవితంలో మాత్రం తన కూతురు సుప్రితతో కలిసి వెకేషన్స్ ఎంజాయ్ చేస్తూ, గ్లామరస్ ఫొటోలతో కుర్రాళ్ల గుండెల్లో సెగలు పుట్టిస్తున్నారు. ఇప్పుడు తన కూతురు సుప్రిత హీరోయిన్‌గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమైంది. బిగ్ బాస్ ఫేమ్ అమర్‌దీప్ చౌదరి సరసన 'నాయుడు గారి అమ్మాయితో చౌదరి గారి అబ్బాయి' అనే సినిమాతో సుప్రిత త్వరలోనే వెండితెరపై మెరవనుంది.

ఈక్రమంలో.. తాజాగా.. ఓ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో సుప్రిత తన తల్లి సురేఖావాణి గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తన తల్లి రెండో పెళ్లిపై సుప్రిత సంచలన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. "మా అమ్మకు ఒక తోడు ఉండాలని నేను బలంగా కోరుకుంటున్నాను. భవిష్యత్తులో నేను పెళ్లి చేసుకుని వెళ్ళిపోతే ఆమె ఒంటరి అయిపోతుంది. అందుకే అమ్మకు రెండో పెళ్లి చేసిన తర్వాతే నేను పెళ్లి చేసుకుంటాను" అని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచింది. తన తల్లి రెండో పెళ్లి విషయంలో ఇప్పటికే తన మేనమామలతో కూడా మాట్లాడానని, అమ్మకు మంచి తోడును వెతికే బాధ్యత తనదేనని ఆమె స్పష్టం చేసింది.

తల్లికి కాబోయే భర్త గురించి కొన్ని కండీషన్లు కూడా పెట్టింది సుప్రిత. "మా అమ్మను ప్రశ్నించకుండా, ఆమెను తనకి నచ్చినట్లు ఉండనిచ్చే వ్యక్తి కావాలి. ముఖ్యంగా ఆమెను ఎంతో ప్రేమగా చూసుకోవాలి" అని చెప్పింది. అయితే సురేఖావాణి మాత్రం తన దివంగత భర్త స్థానాన్ని ఎవరికీ ఇవ్వడానికి ఇష్టపడటం లేదని సుప్రిత వెల్లడించింది. ఇక తన పెళ్లి గురించి చెబుతూ.. తనకు కాబోయే భర్త తనను బాగా అర్థం చేసుకోవాలని, తాను వండిన నాన్-వెజ్ వంటకాలను సైలెంట్‌గా తినాలని సరదాగా చెప్పుకొచ్చింది. సుప్రిత చేసిన ఈ వ్యాఖ్యలపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.

## యుద్ధం మొదలైంది

### సుధీర్ 'గోట్' నుంచి పవర్ ఫుల్ పోస్టర్



సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా తెరకెక్కుతున్న సినిమా G.O.A.T(గోట్) గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ ట్యాగ్ లైన్. మహాతేజ క్రియేషన్స్, జైష్ణవ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై చంద్రశేఖర్ రెడ్డి నిర్మాణంలో వేదవ్యాస్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్, సాంగ్స్ రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఇక లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా మేకర్స్ ఓ పవర్ ఫుల్ పోస్టర్‌ను షేర్ చేశారు.


ఈ మేరకు ఎక్స్ వేదికగా.. 'వధువును దొంగిలించారు. యుద్ధాన్ని ప్రారంభించారు.. GOAT TheMovie – త్వరలో థియేటర్లలోకి వస్తుంది.. అధికారిక ప్రకటన అతి దగ్గరలో ఉంది' అని రాసుకొచ్చారు. ఇక పోస్టర్‌లో హీరో సుధీర్ పాటు హీరోయిన్ దివ్య భారతి, మరో ఇద్దరు యాక్టర్స్ వన్ సైడ్ షేడ్ ఉన్న ఫొటోను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుంది.

## రామ్ పోతినేని

### ఒకేసారి రెండు భారీ ప్రాజెక్ట్స్

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన తదుపరి చిత్రాల విషయంలో వేగం పెంచారు. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించేందుకు ఆయన రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెట్టినట్లు సమాచారం. గత ఏడాది రామ్ నటించిన ఆంధ్ర కింగ్ తాలూకా ఫ్లాప్ అయింది. ఈసారి మాత్రం ఎలాగైనా హిట్ కొట్టాలని రామ్ పోతినేని ఫిక్స్ అయ్యారు. అందుకే ఒకేసారి రెండు విభిన్నమైన జోనర్లను ఎంచుకొని ప్రేక్షకులను సర్ప్రైజ్ చేయబోతున్నారు. కథలు పక్కాగా కుదిరితే, అందులో ఒకటి మార్చిలో, మరొకటి ఏప్రిల్ నెలలో సెట్స్ మీదకు వెళ్లనున్నాయి. ఈ రెండు సినిమాల చిత్రీకరణను రామ్ సమాంతరంగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడట రామ్.

అందులో ఒక సినిమాకు దర్శకుడు కిషోర్ తిరుమల కథ అందిస్తున్నాడు. రామ్ – కిషోర్ తిరుమల కాంబినేషన్‌లో గతంలో వచ్చిన 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ' రెడ్ సినిమాలు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇప్పుడు వీరిద్దరి కాంబోలో మరో లవ్ ఎమోషనల్ స్టోరీ రాబోతోంది. అయితే ఈ చిత్రానికి కిషోర్ తిరుమల కేవలం కథను మాత్రమే అందిస్తున్నారు, దర్శకుడు ఎవరనేది ఇంకా ఖరారు కావాల్సి ఉంది. రామ్ మార్క్ రొమాంటిక్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా సాగనుంది. ఇక రామ్ కెరీర్‌లో ఇప్పటివరకు టచ్ చేయని జోనర్ అంటే అది సూపర్ నేచురల్ థ్రిల్లర్. శ్రీ విష్ణు నటించిన 'మృత్యుంజయ' సినిమా దర్శకుడు హుస్సేన్ షా కిరణ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. కంటెంట్ పరంగా ఎంతో కొత్తగా ఉండే ఈ థ్రిల్లర్ రామ్ ఇమేజ్‌ను కొత్త కోణంలో ఆవిష్కరించబోతోందని టాక్. వేసవి నాటికల్లా ఈ రెండు సినిమాల హడావిడి మొదలుకానుంది.



## వాలెంటైన్స్ డే నాడు గ్లోబల్ స్టార్ సర్‌ప్రైజ్

## పెద్ది' నుంచి అదిరిపోయే అప్‌డేట్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో రాబోతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. ఈ భారీ బడ్జెట్ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన 'చికిరి చికిరి' సాంగ్ సోషల్ మీడియాలో ప్రభంజనం సృష్టించింది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అత్యధిక వ్యూస్ సాధించి రికార్డులను తిరగరాసిన ఈ పాట, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. తాజాగా ఈ సినిమా నుంచి రెండో పాట విడుదలకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసినట్లు తెలుస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ఈ సాంగ్‌ను రిలీజ్ చేయనున్నట్లు సమాచారం.

అయితే, ఇది రామ్ చరణ్ క్యారెక్టర్‌ను పవర్‌ఫుల్‌గా పరిచయం చేస్తూ సాగే 'ఇంట్రడక్షన్ సాంగ్' అని ఫిల్మ్ నగర్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ గీతం మెగా అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ సినిమా విడుదల తేదీ విషయంలో ఒక ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 27న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే, సరిగ్గా దానికంటే ఒక రోజు ముందు అంటే మార్చి 26న పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రేక్షకుల ముందుకు రానుంది. బాబాయ్ సినిమాతో బాక్సాఫీస్ వద్ద పోటీ పడటం ఇష్టం లేని రామ్ చరణ్, తన సినిమాను వాయిదా వేసుకున్న విషయం తెలిసిందే. బాబాయ్ కోసం అబ్బాయి రిలీజ్ డేట్‌ను త్యాగం చేసి, ఏప్రిల్ 30కి మార్చుకుని అందరి ప్రశంసలు పొందుతున్నాడు.



Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.